http://www.agnidharanews.com

# అగ్నిధార

గురువారం 30 జనవరి 2025

నిజాల నిప్పు కణిక

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828


- ఎమ్మెల్సీ ఎన్నికలకు కారు దూరమా?
- షెడ్యూల్ విడుదలైనా కనిపించని హడావుడి!
- రాష్ట్ర ప్రభుత్వంపై ఇప్పటికే తీవ్రస్థాయిలో పోరాటం చేస్తూ..
- మరోసారి శ్రేణుల్లో ఉత్సాహం నింపుతున్న బీఆర్ఎస్ పెద్దలు..
- త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల విషయంలో మాత్రం.. ఎటూ తేల్చలేకపోతున్నారు

# మండలి ఎన్నికలకు గులాబీ దూరం




**అదిలాబాద్**

ఉద్యమకాలం నుంచి నేటిదాకా, ఎన్నికలేవైనా, ఉప ఎన్నిక ఏదైనా.. పోటీకి సై అంటూ దూకుడుగా ముందుకొచ్చే గులాబీ పార్టీ.. మొన్నటి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి తర్వాత.. ధోరణి మార్చేసినట్టు కనిపిస్తోంది. ఆచితూచి అడుగులు వేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వంపై ఇప్పటికే తీవ్రస్థాయిలో పోరాటం చేస్తూ.. మరోసారి శ్రేణుల్లో ఉత్సాహం నింపుతున్న బీఆర్ఎస్ పెద్దలు.. త్వరలో జరగునన్న ఎమ్మెల్సీ ఎన్నికల విషయంలో మాత్రం.. ఎటూ తేల్చలేకపోతున్నారు. ఏ ఎన్నికలైనా సవాల్‌గా తీసుకుని పోరాడే తెలంగాణ భవన్ ఉరఫ్ బీఆర్ఎస్ భవన్.. కీలకమైన మూడు ఎమ్మెల్సీ స్థానాలకు షెడ్యూల్ విడుదలైనా కామ్‌గానే ఉంది. పోటీకి దూరమన్నట్టుగా పార్టీ శ్రేణులకు సంకేతాలు పంపుతోంది. తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు మార్చిలో జరిగే అవకాశం ఉంది. బీజేపీ ఇప్పటికే అభ్యర్థుల్ని ఖరారు చేసింది. కాంగ్రెస్ పార్టీ కూడా అభ్యర్థుల కసరత్తు చేస్తోంది. అయితే భారత రాష్ట్ర సమితిలో మాత్రం సందడి కనిపించడం లేదు. మూడు స్థానాల్లో ఒకటి ఉత్తర తెలంగాణలోని కీలక జిల్లాలు కలిపి ఉండే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గం. మిగతా రెండు టీచర్స్ నియోజకవర్గాలు. ఒకప్పుడు అన్ని చోట్లా తిరుగులేని విజయాలు సాధించిన బీఆర్ఎస్ ఇప్పుడు పోటీకే ముందుకు రావడం లేదు. మూడు ఎమ్మెల్సీ స్థానాల పదవీ కాలం మార్చి 29తో ముగియనుంది. - మిగతా3లో



## ఫిబ్రవరి 5న ఆప్ పోతుంది..

## బీజేపీ వస్తుంది

- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీదే విజయం
- ఢిల్లీ ప్రజలు ఇంటింటికి నల్లా నీళ్లు కావాలి
- ట్యాంకర్ మాఫియా నుంచి విముక్తి కల్పించాలని కోరుకుంటున్నారు
- అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించేలా మ్యానిఫెస్టో ఉన్నది
- ఢిల్లీలో ప్రధాని మోదీ ఎన్నికల ప్రచారం

# త్వరలోనే... పంచాయతీ ఎన్నికలు

- క్లారిటీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి
- ఫిబ్రవరి 2 నాటికి రిపోర్టును సమర్పించనున్నట్లు తెలిపిన డెడికేటెడ్ కమిషన్ అధికారులు
- స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై నివేదిక సిద్ధం చేసిన కమిషన్
- నివేదిక అందిన తర్వాత జరగనున్న స్థానిక ఎన్నికలు
- రాష్ట్రవ్యాప్తంగా కోటి 16 లక్షల 14 వేల 349 నివాసాల్లో కుల గణన సర్వే



**హైదరాబాద్**

సమగ్ర కుల గణన సర్వే విశ్లేషణ కొలిక్కి వచ్చింది. ఫిబ్రవరి 2 నాటికి నివేదిక సమర్పించనున్నట్లు డెడికేటెడ్ కమిషన్ అధికారులు సీఎం రేవంత్ రెడ్డికి తెలిపారు. ముసాయిదా నివేదిక రెండు రోజుల్లో ఇవ్వనున్నట్లు వెల్లడించారు. బీసీ రిజర్వేషన్లపై డెడికేటెడ్ కమిషన్ నివేదిక అందిన తర్వాతే పంచాయతీ ఎన్నికలపై నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ లెక్కన పంచాయతీ ఎన్నికలు ఫిబ్రవరి నెలలో జరిగే అవకాశాలున్నాయి. ఈరోజు సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డెడికేటెడ్ కమిషన్ నివేదిక అందిన తర్వాత మరోసారి సమావేశం కావాలని నిర్ణయించారు. డెడికేటెడ్ కమిషన్ నివేదిక వచ్చిన తర్వాత మంత్రివర్గ సమావేశం నిర్వహించి నిర్ణయం - మిగతా3లో



## వారి కన్నీరు తుడవాలనే రైతు రుణమాఫీ చేశాం

- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతుల ఇబ్బందులు చూశామన్న మంత్రి
- భూమికి, విత్తనానికి ఉన్న సంబంధమే రైతులకు, కాంగ్రెస్ పార్టీకి ఉన్నదన్న మంత్రి
- రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని నమ్మే ప్రభుత్వమన్న మంత్రి

**హైదరాబాద్**

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతులు పడిన ఇబ్బందులను చూశామని, అందుకే వారి కన్నీరు తుడవాలనే ఉద్దేశంతో అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రైతు రుణమాఫీ చేశామని తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. - మిగతా3లో



## వీఐపీలకు అధిక ప్రాధాన్యంవల్లే తొక్కిసలాట

- కుంభమేళాకు యూపీ ప్రభుత్వం అరకొర ఏర్పాట్లు చేసింది
- వరుస కట్టిన వీఐపీలకు అధిక ప్రాధాన్యం ఇస్తోంది
- కుంభమేళా ఏర్పాట్లపై ప్రభుత్వం సొంత డబ్బా కొట్టుకోవడం కూడా ఘటనకు మరో కారణం
- మహా కుంభమేళాలకు వీఐపీల రాకను అదుపు చేయాలని
- కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే

## కుంభమేళాలో అపశృతి



- అమృత స్నానం కోసం పోటెత్తిన భక్తులు..
- సెక్టార్-2లో తొక్కిసలాట
- కుంభమేళా తొక్కిసలాటలో 30 మంది మృతి
- సెక్టార్-2 ప్రాంతంలో ఓచోట బారికేడ్ తీసినపుడు భక్తులు ఒక్కసారిగా ముందుకు తోసుకొచ్చారు..
- ఈ 45 రోజుల్లో ఏ రోజులు త్రివేణి సంగమంలో పుణ్య స్నానం ఆచరిస్తే సకల శుభాలు కలుగుతాయనేది భక్తుల విశ్వాసం


## క్రిటికల్ మినరల్స్ రంగంలో స్వయంసమృద్ధి

- రూ.16,300 కోట్లతో నేషనల్ క్రిటికల్ మినరల్స్ మిషన్
- ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా క్రిటికల్ మినరల్స్ రంగంలో స్వావలభనం సాధించడం, ఖనిజాల దిగుమతులపై ఆధారపడటం తగ్గించడం కేంద్రం లక్ష్యం
- ఈ రంగంలో ఎదురవుతున్న సవాళ్లను సమర్థవంతంగా అధిగమించేందుకు ప్రభుత్వం గత రెండేళ్లుగా పలు చర్యలు
- కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్



# మోగిన నగారా!

- తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు.. షెడ్యూల్ ఇదే..
- తెలంగాణలో ఖాళీ కానున్న మూడు ఎమ్మెల్సీ స్థానాలకు తెలంగాణ ఎన్నికల సంఘం విడుదల
- ఒక గ్రాడ్యుయేట్, రెండు టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాలకు ఫిబ్రవరి 27న ఎన్నికలు
- ఫిబ్రవరి 3 నుంచి 10 వరకూ నామినేషన్ల స్వీకరణ
- మార్చి 3న ఫలితాలు వెల్లడించనున్నట్లు ప్రకటన



**హైదరాబాద్**

తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలకు నగారా మోగింది. రెండు రాష్ట్రాల్లో మొత్తం ఆరు స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. తెలంగాణలో ఖాళీ కానున్న మూడు ఎమ్మెల్సీ స్థానాలకు తెలంగాణ ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఒక గ్రాడ్యుయేట్, రెండు టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాలకు ఫిబ్రవరి 27న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. వదూర్చి 3న ఫలితాలు వెల్లడించనున్నట్లు - మిగతా3లో

# కుంభమేళాలో అపశృతి



**ప్రయాగ్‌రాజ్:** కుంభమేళాలో అపశృతి చోటుచేసుకున్నది. మౌనా అమావాస్య సందర్భంగా అమృత స్నానంలో పాల్గొనేందుకు లక్షల సంఖ్యలో భక్తులు త్రివేణి సంగమంకు చేరుకున్నారు. అయితే ఇవాళ తెల్లవారుజామున 3 గంటల సమయంలో అక్కడ తొక్కిసలాట జరిగింది. ఆ తొక్కిసలాటలో 14 మంది మృతిచెందారు. మరో 50 మందికిపైగా గాయపడినట్లు తెలుస్తోంది. ప్రయాగ్‌రాజ్‌లోని స్వరూపరాణి ఆస్పత్రికి మృతదేహాలను తరలించారు. మహాకుంభమేళాలో రెండో అమృత్‌స్నానం (షాహీస్నాన్) ప్రారంభమైంది. మౌని అమావాస్య కావడంతో ప్రయాగ్‌రాజ్‌కు పెద్ద ఎత్తున భక్తజనం తరలివచ్చింది.. తెల్లవారుజాము నుంచే త్రివేణి సంగమంలో భక్తుల పుణ్యస్నానాలు కొనసాగుతున్నాయి.. కాగా.. అమృత స్నానం కోసం జనం ఒక్కసారిగా ఎగబడటంతో తొక్కిసలాట చోటుచేసుకుంది.. 40 మందికిపైగా గాయాలైనట్లు అధికారులు తెలిపారు. గాయాలైన వారిని సెక్టార్-2 ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.. మాఘమాస మౌని అమావాస్య మహిమాన్వితమైన శుభదినం కావడంతో ఇవాళ పుణ్యస్నానాలకు కోట్లాది మంది వస్తారని అంచనా వేశారు.. దానికి తగినట్లు ఏర్పాటు చేశారు.. అయితే.. తొక్కిసలాట ఘటనతో అఖండ పరిషత్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. అమృత స్నానాలు రద్దు చేసుకున్నట్లు అఖండ పరిషత్ కమిటీ ప్రకటించింది.. తెల్లవారుజాము నుంచే లక్షలాది మంది పుణ్యస్నానాలు ఆచరిస్తుననారు.. లక్షలాది భక్తులతో ప్రయాగ్‌రాజ్ పరిసరాలు నిండిపోయాయి..

కాగా, మౌనీ అమావాస్య కావడంతో ఇవాళ తెల్లవారుజామున రెండున్నర తర్వాత నుంచి భక్తుల్ని ఘాట్‌లోకి అనుమతి ఇచ్చారు. సెక్టార్-2 ప్రాంతంలో ఓచోట బారికేడ్ తీసినప్పుడు భక్తులు ఒక్కసారిగా ముందుకు తోసుకొచ్చారు.. ఆ సమయంలోనే తొక్కిసలాట చోటుచేసుకుందని.. గాయపడ్డ వారిని వెంటనే ఆస్పత్రులకు తరలించినట్లు అధికారులు తెలిపారు. కాగా.. ఈ విషయం తెలిసిన వెంటనే యూపీ సీఎం యోగితో ప్రధాని మోదీ మాట్లాడారు.. అత్యవసరంగా చేపట్టాల్సిన సహాయ చర్యలపై సమీక్ష చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా.. పకడ్బంధీగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**ఎంతో పుణ్యం..**

ఈ నెల 13న మొదలైన మహాకుంభమేళ వచ్చే నెల 26 వరకు కొనసాగుతోంది. విభుడు, దేవాదిదేవతలు దివి నుంచి దిగి వచ్చే అమృత కాలమే మహా కుంభమేళ. ఈ 45 రోజుల్లో ఏ రోజులు త్రివేణి సంగమంలో పుణ్య స్నానం ఆచరిస్తే సకల శుభాలు కలుగుతాయనేది భక్తుల విశ్వాసం. అందుకే భువి నలుచెరుగుల నుంచి సాధుసంతులు, అఘోరాలు, మాన్యులు, సామాన్యులు ప్రయాగ్ రాజ్‌కు పోటెత్తుతున్నారు. మౌని అమావాస్య రోజున మహాకుంభ మేళలో స్నానమాచరించడమే ఎంతో పుణ్యం. ఇక మాఘ మాస మౌని అమావాస్య కలిసొచ్చిన వేళ.. గంగా స్నానం చేస్తే మరెంతో పుణ్యం. దానాలు చేస్తే జన్మ ధన్యం అనేది భక్తుల విశ్వాసం.. మౌని అమావాస్య ధ్యానానికి జ్ఞానానికి చిహ్నం. ఆరోజు మౌనంగా వుంటూ ..పరమేశ్వుడిని ధ్యానిస్తూ పవిత్ర గంగా స్నానంచేసి పితృదేవుళ్లకు నీరాజనాలు అర్పిస్తారు. తద్వారా పూర్వీకులకు సద్గతులు కలగడం సహా అందరికీ సకల శుభాలు కలుగుతాయంటారు పండితులు. మహాకుంభమేళానే ఎంతో మహిమాన్వితం. ఇక ఈసారి మౌని అమావాస్య కలిసిరావడం మరెంతో శుభప్రదం కావడంతో ఇవాళ ఒక్కరోజే కోట్లాది మంది భక్తులు పుణ్య స్నానాలు ఆచరించనున్నారు.

**కుంభమేళా తొక్కిసలాటకు పది కారణాలు..**

పవిత్ర మహా కుంభమేళాలో జరిగిన తొక్కిసలాట కారణంగా పదుల సంఖ్యలో భక్తులు మృతి చెందారు. మరికొందరికి గాయాలయ్యాయి. మౌని అమవాస్య కావడంతో బుధవారం కోట్లాది మంది భక్తులు వస్తారని ముందే అంచనా వేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని, అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రకటిస్తూవచ్చింది. కానీ బుధవారం తెల్లవారుజామున తొక్కిసలాట కారణంగా పదుల సంఖ్యలో భక్తులు చనిపోయారు. మహా కుంభమేళ ప్రాంగణంలో ఏమి జరుగుతుందో కాసేపు ఎవరికి అర్థం కాలేదు. అసలు కుంభమేళాలో తొక్కిసలాటకు గల పది కారణాలు ఏమిటో తెలుసుకుందాం..

1) మౌని అమవాస్య కావడంతో పది కోట్ల మందికిపైగా భక్తులు వస్తారని తెలిసినప్పటికీ అనుకున్నస్థాయిలో ఏర్పాట్లు చేయడకపోవడాన్ని ఒక కారణంగా చెబుతున్నారు.

2) క్యూలైన్లను సక్రమంగా ఏర్పాటు చేయకపోవడంతో తొక్కిసలాట జరిగిందని కొందరు భక్తులు అభిప్రాయపడుతున్నారు

3)వెలుతురు సరిగ్గా లేకపోవడం, చీకటిగా ఉండటం కారణంగా తొక్కిసలాట జరిగిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

4) చెత్త వేయడానికి ఏర్పాటు చేసిన ఇనుప డెస్ట్‌బిన్లు తెల్లవారుజామున కనిపించకపోవడంతో వాటిని తన్ని చాలామంది కింద పడిపోయారని, దీంతో కింద పడినవాళ్ల మీద నుంచి నడుచుకుంటూ వెళ్లడంతో తొక్కిసలాట జరిగిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు.

5)భద్రతా ఏర్పాట్ల విషయంలో ప్రభుత్వం విఫలమైందనే ఆరోపణలను ప్రతిపక్ష పార్టీలు చేస్తున్నాయి.

6) సామాన్య భక్తులతో పాటు వీఐపీ భక్తుల తాకిడి అధికంగా ఉండటం తొక్కిసలాటకు ఒక కారణంగా చెబుతున్నారు.

7)క్యూలైన్లు ఏర్పాటుచేసి భక్తులను బ్యాచ్‌లవారీ స్నానాలకు అనుమతిస్తే రద్దీలో తొక్కిసలాటకు అవకాశం లేకుండా ఉండేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.


8) అధిక రద్దీతో పాటు భక్తులు ముందుకు కదలకపోవడంతో తోపులాట జరిగిందని మరికొందరు చెబుతున్నారు

9) విపరీతమైన రద్దీతో స్నానాలకు ఎటు వెళ్లాలో తెలియని అయోమయ పరిస్థితులే తోపులాటకు కారణమనే వాదన వినిపిస్తోంది

10) పుణ్య స్నానాలకోసం వచ్చే భక్తులకు సరైన మార్గదర్శకత్వం లేకపోవడమూ తొక్కిసలాటకు కారణమనే అబిప్రాయాన్ని కొందరు భక్తులు వ్యక్తం చేస్తున్నారు.

ఏది ఏమైనా మహభా కుంభమేళాలో తొక్కిసలాటకు కారణం ఏమిటనేదానిపై పోలీసులు విచారణలో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు లేకపోలేదు. ప్రస్తుత అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన అవసరం ప్రభుత్వంపై ఎంతైనా ఉందనే అభిప్రాయాన్ని భక్తులు వ్యక్తం చేస్తున్నారు.

## 'ఫిబ్రవరి 5న ఆప్ పోతుంది.. బీజేపీ వస్తుంది'



**న్యూఢిల్లీ:** 'యమునా జలాల యుద్ధం' ముదురుతోంది. ఢిల్లీకి సరఫరా చేసే నీటిలో బీజేపీ "విషం" కలపడం ద్వారా ప్రజలను హతమార్చాలని చూస్తోందని ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలపై ప్రధాన నరేంద్ర మోదీ మండిపడ్డారు. హర్యానాలోని బీజేపీ ప్రభుత్వం ప్రధానమంత్రి తాగే నీటిలో విషం కలపగలదా? అని ప్రశ్నించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఘోండా శాసనసభ నియోజకవర్గంలో జరిగిన సభలో ప్రధాని బుధవారంనాడు మాట్లాడుతూ, యుమునా జలాల ప్రక్షాళనలో ఆప్ విఫలమైనందునే హేయమైన ఆరోపణలు చేస్తోందన్నారు.

ప్రధాని నరేంద్రమోదీ ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం మొదలుపెట్టారు. బుధవారం ఘోండా నియోజకవర్గంలో బీజేపీ శ్రేణులు ఏర్పాటు చేసిన సభలో ప్రధాని ప్రసంగించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీదే విజయమని చెప్పారు. ఫిబ్రవరి 5న ఢిల్లీలో ఆప్ సర్కారు పోయి, బీజేపీ సర్కారు వస్తుందని జోస్యం చెప్పారు. ఈ మాట తాను మాత్రమే చెప్పడం లేదని యావత్ ఢిల్లీ ప్రజలంతా అదే అంటున్నారని అన్నారు. ఢిల్లీ ప్రజలు ఇంటింటికి నల్లా నీళ్లు కావాలని, ట్యాంకర్ మాఫియా నుంచి విముక్తి కల్పించాలని కోరుకుంటున్నారని ప్రధాని చెప్పారు. గత 11 ఏళ్లుగా అధికారంలో ఉన్న ఆమ్‌ఆద్మీ పార్టీ వారి ఆశలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు. ఆప్ అబద్ధపు హామీలను ఇప్పుడు ఢిల్లీ ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, వారంతా డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని ఈ సభకు హాజరైన జన సంఖ్యే చెబుతోందని అన్నారు. ఢిల్లీ బీజేపీ విడుదల చేసిన మ్యానిఫెస్టోను ప్రధాని మెచ్చుకున్నారు. అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించేలా మ్యానిఫెస్టో ఉన్నదని అన్నారు.

**నేను తాగుతున్న నీళ్లు కూడా అవే... ఆప్‌పై మోదీ నిప్పులు**

"యమున పేరుతో ఓట్లడిగారు. ఇప్పుడు నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారు. ఢిల్లీని నీళ్లు అడుక్కునేలా చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం పాపాలకు పాల్పడుతున్నారు. చరిత్ర ఎన్నటికీ వాళ్లను క్షమించదు. ఢిల్లీ ఎప్పటికీ క్షమించదు. బీజేపీ మాత్రం ప్రజలకు స్వచ్ఛమైన జలాలను అందిస్తుంది" అని మోదీ అన్నారు. ఆప్ ప్రభుత్వం చేసిన నిందారోపణలను హర్యానా ప్రభుత్వం మరిచిపోదని ప్రధాని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తప్పదనే భయంతోనే ఆప్ నోటికి వచ్చిన అబద్ధాలు చెబుతోందని ఆక్షేపించారు. హర్యానా ప్రజలు ఢిల్లీలో నివసించడం లేదా? అప్పుడు ఢిల్లీ జలాలను ఎలా విషమయం చేస్తుంది? ప్రధాని కూడా ఈ జలాలే తాగుతున్నారు.. అని మోదీ పేర్కొన్నారు.

21వ శతాబ్దంలో ఢిల్లీని కాంగ్రెస్ పార్టీ 14 ఏళ్లు, ఆప్ 11 ఏళ్లు పాలించాయని.. అయినా ఢిల్లీ ప్రజల బతుకుల్లో చెప్పుకోదగ్గ మార్పులు రాలేదని ప్రధాని మోదీ విమర్శించారు. నిత్యం ట్రాఫిక్ జామ్‌లు, పేలవమైన మౌలిక సదుపాయాలు, డ్రైనేజీ వ్యవస్థ, కాలుష్యం, మురుగునీరు తదితర సమస్యలు ఢిల్లీ ప్రజలను వేధిస్తున్నాయని అన్నారు. కాగా దాదాపు 27 ఏళ్లుగా ఢిల్లీలో అధికారానికి దూరమైన బీజేపీ.. ఈసారి కచ్చితంగా అధికారంలోకి రావాలని పట్టుదలగా ఉన్నది. అదే సమయంలో కాంగ్రెస్ కూడా పూర్వవైభవాన్ని సంతరించుకునేందుకు ప్రయత్నిస్తోంది. మళ్లీ అధికారం తమదేనని ఆప్ కూడా ధీమాతో ఉంది.

## ఐదు గ్యారంటీలతో కాంగ్రెస్ మేనిఫెస్టో

**కుల గణన, పూర్వాంచలీలకు మంత్రిత్వ శాఖ..**

**ఢిల్లీ ఎన్నికలకు కాంగ్రెస్ మేనిఫెస్టో**

**వంద ఇందిరమ్మ క్యాంటీన్ల ఏర్పాటు ద్వారా రూ.5కే భోజనం అందిస్తాం**





**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో విడుదల చేసింది. కుల గణన, పూర్వాంచలీలకు మంత్రిత్వ శాఖ, ప్రతి మహిళకు నెలకు రూ.2,500, 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి హామీలను అందులో ప్రకటించింది. 22 అంశాలుగా విభజించిన హామీల మేనిఫెస్టోను ఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ బుధవారం విడుదల చేశారు. కాంగ్రెస్ కమ్యూనికేషన్ల ఇంచార్జ్ జైరామ్ రమేష్, ఇతర నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా, రూ.25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా, ఉచిత రేషన్ వంటి హామీలను ఈ మేనిఫెస్టోలో పొందుపర్చారు. విద్యావంతులైన నిరుద్యోగ యువతకు నెలకు రూ.8,500 చొప్పున ఏడాది పాటు ఆర్థిక సహాయాన్ని కూడా ప్రకటించారు. వంద ఇందిరమ్మ క్యాంటీన్ల ఏర్పాటు ద్వారా రూ.5కే భోజనం అందిస్తామని పేర్కొన్నారు. మరోవైపు ఢిల్లీలో కాలుష్యం, కలుషిత యమునా నదీ సమస్యల పరిష్కారాన్ని ఆ మేనిఫెస్టోలో ప్రస్తావించారు. కేంద్రంలోని బీజేపీ, ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆప్ ఈ సమస్యల పరిష్కారంలో విఫల మైనట్లు ఒంటరిగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ ఆరోపించింది. కాగా, ఫిబ్రవరి 5న ఢిల్లీలో పోలింగ్ జరుగనున్నది. ఫిబ్రవరి 8న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారు.

ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ గౌరవించింది.మరియు ఢిల్లీలో కూడా అదే చేస్తుంది అని ఆయన నొక్కి చెప్పారు. 500 రూపాయల సబ్సిడీతో కూడిన ఎల్‌పిజి సిలిండర్‌లు మరియు కుటుంబాలకు ఉచిత రేషన్ కిట్, ఇందులో 2 కిలోల చక్కెర, 1 కిలో వంట నూనె, 6 కిలోల పప్పులు మరియు 250 గ్రాముల టీ ఆకులను కూడా కాంగ్రెస్ హామీ ఇచ్చింది.25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా కవరేజీకి మరియు అర్హులైన కుటుంబాలకు ఉచిత రేషన్ కిట్‌ల పంపిణీకి కాంగ్రెస్ హామీ ఇచ్చింది. 22 ఫోకస్ ఏరియాల చుట్టూ రూపొం దించబడిన మేనిఫెస్టోను ఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్, కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్ జైరాం రమేష్‌తో కలిసి ప్రారంభించారు. ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు ఒకే దశలో ఫిబ్రవరి 5న జరుగుతాయి ఓట్ల లెక్కింపు మరియు ఫలితాలు ఫిబ్రవరి 26న జరగనున్నాయి.

## క్రిటికల్ మినరల్స్ రంగంలో స్వయంసమృద్ధి





**న్యూఢిల్లీ:** క్రిటికల్ మినరల్స్ రంగంలో స్వయంసమృద్ధి లక్ష్యంగా నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్‌కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.16,300 కోట్ల వ్యయంతో ఈ మిషన్ అమలు చేయాలని నిర్ణయించింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన క్యేంద్ర క్యాబినెట్ ఆర్థిక వ్యవహారాల కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారంనాడు మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా క్రిటికల్ మినరల్స్ రంగంలో స్వావలభనం సాధించడం, ఖనిజాల దిగుమతులపై ఆధారపడటం తగ్గించడం కేంద్రం లక్ష్యమన్నారు. ఈ రంగంలో ఎదురవుతున్న సవాళ్లను సమర్థవంతంగా అధిగమించేందుకు ప్రభుత్వం గత రెండేళ్లుగా పలు చర్యలు తీసుకుందన్నారు. ఈ రంగంలో స్వావలంభన సాధించాలనే విజన్‌కు అనుగుణంగా 2024-25 బడ్జెట్‌లో క్రిటికల్ మినరల్ మిషన్ ఏర్పాటును ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారని గుర్తు చేశారు. అరుదైన ఖనిజ వనరులు ఉన్న దేశాలతో వాణిజ్యాన్ని మెరుగుపరచుకోవడం, దేశీయంగా ఖనిజ నిల్వల అభివృద్ధికి దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేటీ కంపెనీలను నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ ప్రోత్సిహిస్తుందని మంత్రి చెప్పారు.

## మరో 5 ఏళ్లలో 100 ప్రయోగాలు?

## ఎందుకు వీలుకాదన్న ఇస్రో చీఫ్





**శ్రీహరికోట:** జీఎస్ఎల్వీ ఎఫ్-15 రాకెట్ ద్వారా ఇవాళ ఇస్రో నావిగేషన్ శాటిలైట్‌ను నింగిలోకి పంపింది. దీంతో వందో ప్రయోగ మైలురాయిని ఇస్రో అందుకున్నది. వంద రాకెట్ ప్రయోగాలను చేపట్టేందుకు ఇస్రోకు 46 ఏళ్లు పట్టింది. అయితే డబుల్ సెంచరీ మాత్రం మరో అయిదేళ్లలోనే పూర్తి కానున్నట్లు ఇస్రో పేర్కొన్నది. రానున్న అయిదేళ్లలో మరో 100 ప్రయోగాలు చేపట్టేందుకు ఇస్రో సిద్ధంగా ఉన్నట్లు చైర్మెన్ వీ నారాయణన్(%ఎ చీఘతీఘఋఘఅఘఅ%) తెలిపారు. జీఎస్ఎల్వీ ఎఫ్-15 ఎన్వీఎస్-02 నావిగేషన్ శాటిలైట్ ప్రయోగంతో.. వంద మిషన్ల మైలురాయిని ఇస్రో చేరుకున్నది. ఈ నేపథ్యంలో ఇస్రో చైర్మెన్ మాట్లాడుతూ.. మరో అయిదేళ్లలో 200 మార్క్‌ను అందుకోనున్నట్లు ఆయన విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. రాబోయే అయిదేళ్లలో వంద ప్రయోగాలు చేపట్టవచ్చా అని వేసిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. మీరు సరైన ప్రశ్నే అడిగారని, అది సాధ్యమే అని ఇస్రో చైర్మెన్ వీ నారాయణన్ తెలిపారు.

గడిచిన 46 ఏళ్లలో.. 548 శాటిలైట్లను కక్ష్యలోకి పంపింది ఇస్రో. దీనితో పాటు 120 టన్నుల పేలోడ్ పంపించింది. దీంట్లో 433 విదేశీ శాటిలైట్లకు చెందిన 23 టన్నుల పేలోడ్ కూడా ఉన్నట్లు ఇస్రో చీఫ్ తెలిపారు. నాసాతో సాగుతున్న సహకారంపై ఆయన మాట్లాడుతూ.. త్వరలో నిసార్ మిషన్ చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఎన్జీఎల్వీ ప్రాజెక్టు కూడా ఉన్నట్లు ఆయన చెప్పారు. సింథటిక్ అపర్చర్ రేడార్ శాటిలైట్ మిషన్ ప్రయోగంలో రెండు రేడార్లు ఉంటాయి. ఎల్ బ్యాండ్ రేడార్‌ను ఇస్రో, ఎస్ బ్యాండ్ రేడాను నాసా జేపీఎల్ అభివృద్ధి చేయనున్నాయి. బెంగుళూరులోని యూఆర్ రావు శాటిలైట్ సెంటర్‌లో దీన్ని డెవలప్ చేస్తున్నారు. ప్రస్తుతం భారత్‌కు నాలుగు రకాల నావిగేషన్ శాటిలైట్లు అందుబాటులో ఉన్నాయని, ఇవాళ జరిగిన ప్రయోగం అయిదోది అని, మరో మూడింటికి ఆమోదం వచ్చిందన్నారు. మరో అయిదారు నెలల్లో నావిగేషన్ శాటిలైట్‌ను ప్రయోగించనున్నట్లు ఇస్రో చైర్మెన్ నారాయణన్ తెలిపారు. తమిళనాడులోని కులశేఖరపట్టణం నుంచి చేపట్టబోయే రాకెట్ ప్రయోగాల గురించి మాట్లాడుతూ.. అక్కడ బిల్డింగ్ నిర్మాణాలు పూర్తి కావడానికి మరో రెండేళ్లు పడుతుందన్నారు. నిర్మాణాలు పూర్తి అయిన తర్వాత అక్కడి నుంచి కూడా ప్రయోగాలు చేపట్టనున్నట్లు ఇస్రో చీఫ్ వెల్లడించారు. నెక్ట్స్ జనరేషన్ లాంచ్ వెహికిల్స్(ఎన్జీఎల్వీ)ను ప్రయోగించేందుకు నిర్మాణం చేపట్టాలని కేంద్రం నుంచి ఇస్రోకు అనుమతులు వచ్చినట్లు నారాయణన్ తెలిపారు. ఎన్జీఎల్వీ రాకెట్లు భూకక్ష్యలోకి 20 టన్నుల పేలోడ్ మోసుకెళ్లగలవు. జియోస్టేషనరీ ఆర్బిట్‌లోకి 10 టన్నుల బరువు మోసుకెళ్తాయి. ఇలాంటి రాకెట్లకు ఎక్కువ డిమాండ్ ఉన్నట్లు చెప్పారు. ఎన్జీఎల్వీ రాకెట్లను శ్రీహరికోటలో నిర్మిస్తున్న మూడవ లాంచ్ ప్యాండ్ నుంచి ప్రయోగించనున్నట్లు తెలిపారు. చంద్రయాన్ 4, 5 మిషన్ల కోసం ఎన్జీఎల్వీ రాకెట్లను వాడనున్నట్లు చెప్పారు. గగన్‌యాన్1 మిషన్ కోసం ప్రస్తుతం ప్రిపరేషన్ జోరుగా సాగుతున్నట్లు ఇస్రో చీఫ్ తెలిపారు.

## వీఐపీలకు అధిక ప్రాధాన్యంవల్లే తొక్కిసలాట



మహా కుంభమేళాలో తొక్కిలాట చోటుచేసుకుని మరణించిన ఘటనపై కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పందించారు. కుంభమేళాకు యూపీ ప్రభుత్వం అరకొర ఏర్పాట్లు చేసిందని, వరుస కట్టిన వీఐపీలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని, దాంతో సామాన్యులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఇవే తొక్కిసలాటకు ప్రధాన కారణమని ఆయన ఆరోపించారు. అంతేగాక కుంభమేళా ఏర్పాట్లపై ప్రభుత్వం సొంత డబ్బా కొట్టుకోవడం కూడా ఘటనకు మరో కారణంగా చెప్పుకోవచ్చని విశ్లేషించారు. మహా కుంభమేళాలోని తీర్థరాజ్ సంగం తీరంలో తొక్కిసలాట జరిగి 14 మంది ప్రాణాలు కోల్పోవడం, పలువురు గాయాలపాలు కావడం బాధకరమైన విషయమని, ఆ వార్త గుండెలను పిండేసిందని ఖర్గే అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కోట్ల రూపాయలు ఖర్చు చేసి కూడా ఏర్పాట్లు సరిగా చేయకపోవడం తీవ్రంగా ఖండించదగిన విషయం. మహా కుంభమేళాలకు వీఐపీల రాకను అదుపు చేయాలని ఖర్గే సూచించారు. ఇలాంటి దుర్ఘటనలు మళ్లీ జరగకుండా ఉండాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా మేల్కొని ఏర్పాట్లను మెరుగుపర్చాలన్నారు. బాధితులకు కాంగ్రెస్ పార్టీ తరఫున అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని చెప్పారు. మౌనీ అమావాస్య సందర్భంగా సంగం ఘాట్‌లలో పుణ్యస్నానాలకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారని, అదే తొక్కిసలాటకు కారణమైందని యూపీ సీఎం యోగీ ఆదిత్యనాథ్ చెప్పారు.

# త్వరలోనే పంచాయతీ ఎన్నికలు

-మొదటిపేజీ తరువాయి

తీసుకోవాలని భావిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి 16 లక్షల 14 వేల 349 నివాసాల్లో కుల గణన సర్వే చేశారు. నవంబరు 9 నుంచి సుమారు 87వేల మంది 76 ప్రశ్నలతో రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటి సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల గణన సర్వేను నిర్వహించారు.

**బీసీ రిజర్వేషన్లు ఖరారు!**

రాష్ట్ర ప్రణాళిక విభాగం చేపట్టిన సమగ్ర సర్వేలో తేలిన గణాంకాలను విశ్లేషించిన డెడికేటెడ్ కమిషన్ స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై నివేదిక సిద్ధం చేసింది. రాష్ట్రంలో బీసీలు సుమారు 55 శాతం ఉన్నట్లుగా సర్వేలో తేలినట్లు సమాచారం. పంచాయతీ ఎన్నికలపై ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షలో అధికారులు వివరాలు తెలిపారు. రాష్ట్రంలో చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వే దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించిందని ముఖ్యమంత్రి అన్నారు.

**కులగణనపై జాతీయ స్థాయిలో ప్రశంసలు**

సామాజిక సాధికారతతో పాటు ఈ సర్వే భవిష్యత్తులో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బలహీన వర్గాలందరి అభ్యున్నతికి ఉపయోగపడుతుందన్నారు. సర్వే విజయవంతంగా నిర్వహించారని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కులసర్వేపై జాతీయ స్థాయిలో ప్రశంసలు వస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

**ఇచ్చిన మాట ప్రకారమే**

ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కుల గణన సర్వేను చేపట్టి తమ చిత్తశుద్ధిని చాటుకుందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్



సెంటర్?లో నిర్వహించిన సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్కమార్క, మంత్రులు దామోదర్ రాజనర్సింహ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కే.కేశవరావు, మాజీ మంత్రి జానారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**కోటి 16 లక్షల నివాసాల్లో సర్వే**

రాష్ట్రవ్యాప్తంగా సుమారు కోటి 16 లక్షల నివాసాల్లో సర్వే చేశారు. కుటుంబ సభ్యుల వారీగా విద్య, ఉద్యోగం, ఉపాధి, వ్యాపారం, వార్షికాదాయం, భూములు, ఇళ్లు, ఇతర స్థిర, చరాస్తులు, పొందిన రిజర్వేషన్ ప్రయోజనాలు సంక్షేమ పథకాల లబ్ది, తీసుకున్న రుణాలు తదితర వివరాలు సేకరించారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు ప్రభుత్వం నియమించిన డెడికేటెడ్ కమిషన్ ఈ గణాంకాలను వినియోగించుకోనుంది.

## మావోయిస్టులపై క్లైమాక్స్ ఆపరేషన్...

# టార్గెట్ తెలుగు నేతలు

**వరంగల్ :** మావోయిస్టులను పూర్తిగా హతమార్చేందుకు కేంద్ర ప్రభుత్వం భారీ స్కెచ్ వేసింది. రౌండప్ చేస్తోంది. దొరికిన వారిని దొరికినట్లు ఎన్‌కౌంటర్ చేసేస్తున్నారు. ఇక ఆనవాళ్లు ఉండేదే లేదంటున్నారు. మొన్నటికి మొన్న ల్యాండ్‌మైన్ పేల్చి భద్రతా సిబ్బందిని హతమార్చడంతో రివేంజ్ ఎటాక్స్ ఓ రేంజ్‌లో నడుస్తోంది. మావోయిస్టులు బలంగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లో సెక్యూరిటీ ఫోర్సెస్ వేసిన స్కెచ్ చూస్తే నక్సల్స్ మ్యాటర్ క్లోజ్ అన్నట్లుగానే అనిపిస్తోంది. ముఖ్యంగా తెలుగు మావోయిస్టుల లీడర్లను టోటల్‌గా ఎలిమినేట్ చేసేలా లిస్ట్ రెడీ చేసుకున్నారుతెలంగాణ ? ఛత్తీస్‌గఢ్ బోర్డర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్ తర్వాత కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక ట్వీట్ పెట్టారు. దేశంలో నక్సలిజం క్లైమాక్స్‌లో ఉందని, మొత్తం ఎలిమినేట్ చేసి పడేస్తామంటూ గట్టిగానే వార్నింగ్ ఇచ్చారు. ఏ అడవుల్లో అయితే మావోయిస్టులు బలంగా ఉన్నారో.. అదే అడవుల్లో సైనిక స్థావరాలను ఏర్పాటు చేసే పనిలో ఉంది కేంద్రం. ముఖ్యంగా అబూజ్‌మడ్ దండకారణ్యం మావోయిస్టులకు సేఫ్ జోన్‌గా చెబుతారు. ఇక్కడ బయటి వారు లోపలికి వెళ్లడమే తప్ప బయటకు తిరిగి వెళ్లడం కష్టం. కానీ సెక్యూరిటీ ఫోర్సెస్ ఇక్కడే సైనిక స్థావరాలు ఏర్పాటు చేసుకునే ప్లాన్‌తో ఉన్నాయి. పై నుంచి డ్రోన్లు, గ్రౌండ్‌లో ఆర్మీ క్యాంప్‌లు.. సో కేంద్ర ప్రభుత్వ స్ట్రాటజీ చూస్తుంటే 2026 మావోయిస్టుల అంతానికి గట్టిగానే ఫిక్స్ అయినట్టు స్పష్టమవుతుంది. ఈ మాట ఇంత గట్టిగా చెప్పడానికి కారణం.. ఛత్తీస్‌గడ్‌లో జరుగుతున్న వరుస ఎన్‌కౌంటర్లే కారణం. దొరికిన వారిని దొరికినట్లు ఎలిమినేట్ చేసేస్తున్నారు. మొన్నటికి మొన్న బీజాపూర్ జిల్లా పూజారి కాంకేర్ అడవుల్లో ఫైరింగ్‌తో మోతెక్కిపోయింది. అక్కడ పెద్ద సంఖ్యలో మావోయిస్టులు హతమయ్యారు. భద్రతా దళాలు పైచేయి సాధించాయి. లేటెస్ట్‌గా ఒడిశా -ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని గరియాబంద్ జిల్లాలో మావోయిస్టులు, భద్రతా బలగాలకు జరిగిన ఎన్ కౌంటర్‌లోనూ మావోలకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటి వరకు ఎన్ని కూంబింగ్‌లు జరిగినా.. ఎన్ని ఎన్‌కౌంటర్లు జరిగినా చిన్న గాయాలు కాకుండా తప్పించుకున్న తెలుగు రాష్ట్రాలకు చెందిన మావోయిస్టు లీడర్లు ఇప్పుడు హతమవుతున్నారు. లేటెస్ట్‌గా కేంద్ర కమిటీ సభ్యుడైన చలపతి అలియాస్ రామచంద్రారెడ్డి, స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు గుడ్డు ఉన్నట్లు గుర్తించారు. చలపతి తలపై కోటి రూపాయల రివార్డు ఉంది. అటు బీజాపూర్ జిల్లా పూజారి కాంకేర్ అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో తెలంగాణ రాష్ట్ర మావోయిస్టు కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్ మృతి చెందారనే ప్రచారం జరిగింది. దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. మావోయిస్టు బస్తర్ డివిజన్ కమిటీ పేరుతో చేసిన ప్రకటనలో దామోదర్ వీరమరణం పొందారని ఉంది. అయితే పోలీసులు రిలీజ్ చేసిన ఫోటోల్లో బడే చొక్కారావు లేడు. సో చనిపోతే డెడ్ బాడీ ఎక్కడ ఉందన్నది కీలకంగా మారింది. ఛత్తీస్‌గఢ్‌లో యాంటీ నక్సల్స్ ఆపరేషన్‌లో భాగంగా మిషన్-2026 పేరు పెట్టారు. దీని అర్థం.. వచ్చే ఏడాది చివరి నాటికి ఎక్కడెక్కడైతే మావోయి స్టులు బలంగా ఉండి ఉనికి చాటుకుంటున్నారో అక్కడ మొత్తం మ్యాటర్ క్లోజ్ చేసే పనిలో ఉన్నారు. ఇందుకు నిదర్శనం కేంద్ర హోంమంత్రి అమిత్ షా పెట్టిన ట్వీటే. ప్రస్తుతం మావోయిస్టులు గడ్చిరోలి, బీజాపూర్, ఛత్తీస్‌గఢ్, ఏఓబీ, ములుగు సరిహద్దుల్లో ఉనికి చాటుకుంటున్నారు. గట్టిగా ఫోకస్ పెడితే వచ్చే ఏడాది నాటికి మ్యాటర్ అంతా ఫినిష్ చేస్తామంటున్నారు. ఇప్పటి వరకు ఒక లెక్క, ఇకపై మరో లెక్క అంటున్నారు. మొన్న భద్రతా సిబ్బందిని ల్యాండ్‌మైన్ పెట్టి చంపేయడంతో మరింత సీరియస్‌గా తీసుకున్నారు. యాంటీ మావోయిస్టుల ఫోర్సెస్ అన్నీ అంటే ఛత్తీస్‌గఢ్ డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్, అఖీఖఈ, కోబ్రా, ఒడిశాకు చెందిన స్పెషల్ ఆపరేషన్ గ్రూప్ ఇలా అన్ని బలగాలు జాయింట్ ఆపరేషన్స్‌తో అడవులను



జల్లెడపడుతున్నాయి. మాట విన్నారా.. జనజీవన స్రవంతిలో కలిపేస్తామంటున్నారు. వినకపోతే లేపేస్తామంటున్నారు. ఇదే సెక్యూరిటీ ఫోర్సెస్ టార్గెట్. ముఖ్యంగా ఛత్తీస్‌గఢ్‌లో లొంగిపోయిన మావోలకు నెలకు 10 వేల రూపాయలు ఇవ్వడంతోపాటు మూడేళ్ల పాటు ఉచిత భోజనం, వసతి, వారికి నైపుణ్యం ఉన్న రంగాల్లో శిక్షణ ఇచ్చి జనజీవనంలో కలిపే లక్ష్యం పెట్టుకున్నారు. అందుకోసం బిల్డింగ్‌లు కూడా రెడీ చేస్తున్నారు. సో నక్సల్స్ వింటే ఒకలా.. వినకపోతే మరోలా ట్రీట్‌మెంట్ ఇచ్చేందుకు ఆపరేషన్ అంతా రెడీ అయింది. అందులో భాగంగానే వరుస ఎన్‌కౌంటర్లు రెడ్ కారిడార్‌ను దడదడలాడిస్తున్నాయి. దండకారణ్యాలు తుపాకుల మోతతో మోతెక్కిపోతున్నాయి. ఇన్నాళ్లూ చిక్కకుండా తప్పించుకున్న తెలుగు రాష్ట్రాలకు చెందిన మావోయిస్టు లీడర్లు ఇప్పుడు ఒక్కొక్కరుగా ఎలిమినేట్ అవుతున్నారు. ఇందులో మావోయిస్టు అగ్రనేత చలపతికి పెద్ద హిస్టరీయే ఉంది. సల్వాజుడుం వ్యవస్థాపకుడు మహేంద్ర కర్మ హత్య ఘటనలో చలపతి కీలకంగా పాల్గొన్నాడు. మావోయిస్టు అగ్రనేత ఖీఐకు అత్యంత సన్నిహితంగా మెలిగాడు. హిడ్మాలకు గురువుగానూ చెబుతుంటారు. 2018లో నాటి అరకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సివేరి సోముల హత్యాకాండలో చలపతి కీలకంగా పాల్గొన్నాడు. ఇదే ఎన్‌కౌంటర్‌లో మోడెమ్ బాలకృష్ణ అలియాన్ బాలన్న కూడా హతమైనట్లు చెబుతున్నారు. ఈయన వరంగల్ జిల్లా మడికొండ వాసి. మావోయిస్టు కేంద్రకమిటీలో కీలకంగా ఉన్నారు. సో వీళ్లే కాదు.. రాబోయే రోజుల్లో కీలక నేతలందరినీ రౌండప్ చేసి అఖీఖఈ ర్యాంపేజ్ చేస్తుందంటున్నారు. ఏపీ, తెలంగాణలో మావోయిస్టు అణచివేత చర్యలు విపరీతంగా జరగడంతో ఒక దశలో ఇక్కడున్న మావో లీడర్లంతా ఛత్తీస్‌గఢ్, ఒడిశా, గడ్చిరోలి లాంటి సేఫ్ జోన్లకు తరలిపోవాల్సి వచ్చింది. అక్కడ దట్టమైన దండకారణ్యాల నుంచి టోటల్ మ్యాటర్ నడిపించారు. జోనల్ కమిటీలను, దళాల్లో రిక్రూట్‌మెంట్లు, ఆయుధాలను సమకూర్చుకోవడం ఇలా అన్నిట్లోనూ తెలుగు రాష్ట్రాల మావోయిస్టు లీడర్లే ముందున్నారు. నిజానికి ఏపీ, తెలంగాణ నుంచి షిఫ్ట్ అయిన వారు తమ కుటుంబాలకు టచ్‌లోకి వెళ్లలేదు. అజ్ఞాతంలోనే ఉండిపోయారు. ఇప్పుడిప్పుడే ఎన్ కౌంటర్ల ద్వారా వారి వివరాలు బయటికొస్తున్నాయి. అయితే వారంతా ప్రాణాలతో మాత్రం మిగలడం లేదు. ఛత్తీస్‌గఢ్, ఒడిశా బార్డర్‌లో ఏ ఎన్‌కౌంటర్ జరిగినా అందులో తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు ఉంటున్నారు. లేటెస్ట్ ఎన్‌కౌంటర్లతో చనిపోయిన వారి సంఖ్య పెరిగింది. గతేడాది మేలో అబూజ్‌మడ్‌లో జరిగిన ఎదురుకాల్పుల్లో 10 మంది మావోయిస్టులు చనిపోగా అందులో ముగ్గురు తెలుగువారిగా గుర్తించారు. వారిలో పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం జియ్యారం గ్రామానికి చెందిన జోగన్న అలియాస్ చీమల నర్సయ్య, మంచిర్యాల జిల్లాకు చెందిన వినయ్ అలియాస్ రవి, వరంగల్‌కు చెందిన సుష్మిత అలియాస్ చైత ఉన్నారు. వీరు చాలాకాలంగా ఛత్తీస్‌గఢ్‌లో పనిచేస్తున్నారు. స్పెషల్ జోనల్ కమిటీ సభ్యునిగా పనిచేస్తున్న జోగన్నపై 196 కేసులు ఉండగా ప్రభుత్వం 25 లక్షల రివార్డు ప్రకటించింది. మావోయిస్టు డివిజనల్ కమిటీ సభ్యుడైన రవిపై 8 లక్షలు, మావోయిస్టు పార్టీ సభ్యురాలైన తిక్క సుష్మితపై 2 లక్షల రివార్డు ఉంది. 2016లో ఇంటర్ చదువుతున్న టైంలోనే సుష్మిత మావోయిస్టు దళంలో చేరింది. గతేడాది ఏప్రిల్‌లో ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్ జిల్లా దండకారణ్యంలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్లో 29 మంది మావోయిస్టులు మరణించగా వారిలో భూపాలపల్లి జిల్లాకు చెందిన శంకర్‌రావు, ఆదిలాబాద్ జిల్లాకు చెందిన సుమన అలియాస్ రజిత ఉన్నారు. వీరిద్దరూ భార్యా భర్తలు. ఛత్తీస్‌గఢ్ పోలీసులు వెతుకుతున్న వారిలో తెలుగు రాష్ట్రాలకు చెందిన వారి వివరాలను ఇప్పుడు చూద్దాం. వారి రిలీజ్ చేసిన లిస్టు ప్రకారం 37 మంది ఉన్నారు. ఇందులో లేటెస్ట్‌గా గరియాబంద్ ఎన్ కౌంటర్‌లో చలపతి, బాలన్న చనిపోయారు. సో మరో 35 మందిని టార్గెట్ చేసినట్లుగా చెబుతున్నారు. వీరిని పట్టుకుంటే నక్సల్స్ కథ క్లైమాక్స్‌కు చేరుకున్నట్లే అని భావిస్తున్నారు. లిస్టులో ఉన్న వారిలో గణేష్, రాజమోహన్ అలియాస్ యాదగిరి హన్మకొండ వాసి. చిన్నన్న అలియాస్ నాగన్న ఆత్మకూర్ ఏపీ వాసి. సుజాత అలియాస్ సుజాతక్క, మధు అలియాస్ కమలాకర్, గోపి అలియాస్ గోపన్న ఏపీ వాసి. దీనా అలియాస్ నందే, సరిత అలియాస్ అరుణ నల్గొండ వాసి. రుపీ, అనిత, తక్కళ్లపల్లి వాసుదేవరావు వరంగల్ వాసి, సత్యగంగాధర్ రావు విశాఖపట్నం వాసి. ప్రమోద్ అలియాస్ పాండూ యాప్రాల్ రంగారెడ్డి వాసి, కమలేష్ అలియాస్ రామకృష్ణ విజయవాడ వాసి, కేశవరావ్ అలియాస్ గంగన్న శ్రీకాకుళం వాసి, గణపతి అలియాస్ లక్ష్మణ్ రావు కరీంనగర్ వాసి, మల్లోజుల వేణుగోపాల్ కరీంనగర్, తిరుపతి కరీంనగర్, మోడెం బాలకృష్ణ అలియాస్ బాలన్న ఈయన లేటెస్ట్ ఎన్ కౌంటర్ లో చనిపోయాడు. ఉదయ్ అలియాస్ గణేష్ నల్గొండ వాసి, రామచంద్రారెడ్డి కరీంనగర్, చందూ అలియాస్ చందర్ వరంగల్ వాసి, చలపతి మంథని వాసి. ఈయన గరియాబంద్ ఎన్‌కౌంటర్‌లో చనిపోయాడు. విమల్ అలియాస్ వెంకటి ఆదిలాబాద్ వాసి. గౌతమ్ అలియాస్ గోపన్న కరీంనగర్ వాసి, పూలూరి ప్రసాద్ రావు పెద్దపల్లి వాసి, కంకణాల రాజిరెడ్డి మంథని వాసి, సంజీవ్ అలియాస్ అశోక్ రంగారెడ్డి వాసి ఉన్నారు. రవి అలియాస్ భాస్కర్ నిజామాబాద్ వాసి, రెడ్డి అలియాస్ శ్యాం వరంగల్ వాసి, కమలేష్ అలియాస్ నాగరాజు విజయవాడ వాసి, చందు వరంగల్ వాసి, రఘు అలియాస్ వికాస్ వరంగల్ వాసి, విమల ఆదిలాబాద్ వాసి, ప్రతాప్ ఏపీ వాసి, రణధీర్ వరంగల్ వాసి, నిర్మల అలియాస్ కోడి మంజుల తెలంగాణ వాసి వీరంతా మావోయిస్టు కమిటీల్లో వివిధ హోదాల్లో ఛత్తీస్‌గఢ్ దండకారణ్యాల్లో పని చేస్తున్నారు. ఈ 37 మందిలో ఇద్దరు చలపతి, బాలన్న గరియాబంద్ ఎన్ కౌంటర్ లో చనిపోయారు. మిగితా వారిని ప్రాణాలతో పట్టుకోవడం లేదంటే లొంగిపోయేలా చూడడం లేదంటే ఎదురుకాల్పులు జరిగితే హతమార్చడమే టార్గెట్ గా బలగాలు కూంబింగ్ జరుపుతున్నాయి. 2026 చివరి నాటికి మొత్తం లిస్ట్ క్లియర్ చేస్తామని ఛత్తీస్ గఢ్ పోలీసులు అంటున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఉద్యమం బలహీనపడగా, ఇతర రాష్ట్రాల్లో పనిచేస్తున్న వారు వరుసగా హతమవుతుండడంతో మావో యిస్టు పార్టీలో ఆందోళన పెరగడానికి కారణమవుతోంది. మరోవైపు ఉడుకు రక్తం విప్లవ భావజాలంతో వీరంతా 40 యాభై ఏళ్ల క్రితం నక్సల్స్‌లో కలిశారు. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మహారాష్ట్ర ప్రాంతాల్లో తలదాచుకుని ఉద్యమాన్ని నడిపిస్తున్నారు. ఇంకోవైపు వీరి రాక కోసం తమ వాళ్లు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ఒక్కసారి కనిపించు బిడ్డా అంటున్నారు. ఎన్‌కౌంటర్‌లో హతమై ఇంటికి వచ్చే బదులు ప్రాణాలతోనే రావాలని, జనజీవన స్రవంతిలో కలవాలని వారి కుటుంబీకులు వేడుకుంటున్నారు. కానీ 80, 90వ దశకంలో అడవి బాట పట్టిన వారు అనారోగ్యాలు చుట్టు ముట్టినా సరే అడవి దాటి రామంటున్నారు. మరి ఇప్పుడు ఎలిమినేషన్ ఆపరేషన్‌తో ఏం జరుగుతుందో చూడాలి.

## మండలి ఎన్నికలకు గులాబీ దూరం

-మొదటిపేజీ తరువాయి

అందులో రెండు ఉపాధ్యాయ నియోజకవర్గాలు, ఒకటి పట్టభద్రుల నియోజకవర్గం . ఆదిలాబాద్ - నిజామాబాద్ - కరీంనగర్ - మెదక్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన కాంగ్రెస్ సీనియర్ నేత టి.జీవన్ రెడ్డి పదవి కాలం ముగుస్తుంది. ఆదిలాబాద్ - నిజామాబాద్ - కరీంనగర్ - మెదక్ టీచర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన రఘోత్తమ్ రెడ్డి, వరంగల్ - ఖమ్మం - నల్గొండ టీచర్ నియోజకవర్గం నుంచి ఎన్నికైన నర్సిరెడ్డి పదవీ కాలం కూడా పూర్తి అవుతుంది. ఈ మూడు స్థానాల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల నమోదు ప్రక్రియ జరుగుతోంది. మార్చి నెలలో ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం బీజేపీ ముందుగా రెడీ అయింది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి పటాన్ చెరు నియోజకవర్గానికి చెందిన అంజిరెడ్డిని ప్రకటించారు. ఉపాధ్యాయ నియోజకవర్గాలకు విద్యాసంస్థల యజమానుల్ని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ మళ్లీ సిట్టింగ్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి చాన్స్ ఇవ్వాలా లేకపోతే కొత్త వారికి చాన్సివ్వాలా అని ఆలోచిస్తోంది. ఉపాధ్యాయ నియోజకవర్గాల్లో మాత్రం మిత్రపక్షాలు అయిన కమ్యూనిస్టులకు మద్దతు ఇవ్వాలన్న ఆలోచన చేస్తున్నారు. త్వరలో నిర్ణయం తీసుకోనున్నారు. ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రదానంగా ఆయా టీచర్ల సంఘాల మధ్యనే పోటీ ఉంటుంది. అందుకే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై రాజకీయ పార్టీలు ఎక్కువ దృష్టి పెడుతున్నాయి. 2019లో రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పటికీ గులాబీ పార్టీ అధికారికంగా అభ్యర్థిని ఎన్నికల బరిలో నిలపలేదు. స్వతంత్రంగా పోటీ చేసిన చంద్రశేఖర్ గౌడ్‌కు చివరి నిమిషంలో అనధికారిక మద్దతు పలికింది. కానీ జీవన్ రెడ్డి గెలిచారు. ఈ సారి ఏం చేయబోతున్నారన్నది మాత్రం స్పష్టత లేదు. పోటీ చేసేందుకు పలువురు ఆసక్తిగా ఉన్నారు. కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, టీఎస్టీఎస్ మాజీ ఛైర్మన్ చిరుమల్ల రాకేష్, టీఎన్జీఓ మాజీ అధ్యక్షుడు దేవీ ప్రసాద్, బీఆర్ఎస్వీ అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అవకాశంపై హామీ ఇస్తే పని చేసుకుంటామన్నారు. కానీ ఎవరికీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోవడంతో సైలెంట్ గా ఉన్నారు. పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సాధారణంగా రాజకీయ పార్టీలు పోటీ చేయబోవని, ఉద్యమ సమయంలో తెలంగాణ వాదం ఎజెండాగా పార్టీ అధినేత కేసీఆర్ ఆ ఎన్నికలను ఉపయోగించుకున్నారని కేటీఆర్ ఇటీవల వ్యాఖ్యానించారు. ఓటర్ల సంఖ్య కూడా చాలా తక్కువగా ఉంటుందని, వాటి కంటే స్థానిక సంస్థల ఎన్నికలు చాలా కీలకమని ఆయన చెప్పారు. అంటే ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉంటున్నారని అనుకుంటున్నారు. దానికి తగ్గట్లుగానే ఓటర్ల నమోదు సహా ఏ విషయంలోనూ బీఆర్ఎస్ చురుగ్గా లేదు. పరిస్థితి చూస్తూంటే.. ఎన్నికల గ్రౌండ్‌ను బీఆర్ఎస్.. కాంగ్రెస్, బీజేపీలకు వదిలేస్తున్నట్లుగా ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

## వారి కన్నీరు తుడవాలనే రైతు రుణమాఫీ చేశాం

-మొదటిపేజీ తరువాయి



భూమికి, విత్తనానికి ఎలాంటి సంబంధం ఉందో, రైతులకు కాంగ్రెస్ పార్టీతో అదే విధమైన సంబంధం ఉందన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రకటించిన రూ.1 లక్ష రుణమాఫీని కూడా ఒకేసారి చేయలేదన్నారు. దీంతో రైతులపై రూ.11,145 కోట్ల మేర భారం పడిందని విమర్శించారు. గతంలో కోతల సమయానికి కూడా రైతుబంధు అందేది కాదని, కానీ తమది రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని నమ్మే ప్రభుత్వమన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయం, అనుబంధ రంగాలకు 35 శాతం నిధులు కేటాయించినట్లు చెప్పారు. వరికి బోనస్ ఇస్తామని చెప్పి దానిని విజయవంతంగా అమలు చేశామన్నారు. సాగు చేసే రైతులకు నిజమైన భరోసా ఇవ్వాలనే ఉద్దేశంతో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలను ప్రారంభించామన్నారు. గత ప్రభుత్వం హయాంలో అస్తవ్యస్తంగా మారిన వ్యవసాయ రంగాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు. రైతును రాజు చేసేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు అసత్య ఆరోపణలు చేస్తున్నాయని విమర్శించారు.

## రైతు భరోసా అర్హులందరికీ అందించకపోవడం దారుణం

**కేంద్ర మంత్రి బండి సంజయ్**

**హైదరాబాద్ ;** రాష్ట్రంలో రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇళ్లు, రేషన్ కార్డులను అర్హులందరికీ అందించకపోవడం దారుణమని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన 70లక్షల మంది రైతులుంటే.. ఇప్పటివరకు 65 లక్షల మంది రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేయలేదని చెప్పారు. 10 లక్షల మంది వ్యవసాయ కూలీలుంటే నేటికీ 9 లక్షల 80 వేల మంది రైతుల ఖాతాల్లో డబ్బులు ఎందుకు వేయడంలేదని ప్రశ్నించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంజయ్ లేఖ రాశారు. "40 లక్షల కొత్త రేషన్ కార్డులిస్తామని 42,267 మందిని మాత్రమే గుర్తించడం హాస్యాస్పదంగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల కుటుంబాలు అర్హులైనప్పటికీ, నేటికీ ఒక్కరంటే ఒక్కరికి కూడా ఇంటిని నిర్మించకపోవడం సిగ్గు చేటు. ఇళ్ల నిర్మాణం కోసం రాష్ట్ర బడ్జెట్‌లో రూ.7 వేల కోట్లకుపైగా కేటాయింపులు చేసినా.. నయాపైసా ఖర్చు చేయకపోవడం దారుణం. ముఖ్యమంత్రే ఇచ్చిన హామీలనే అమలు చేయలేకపోతే.. మీ నేతృత్వంలో పనిచేసే అధికారులు ఏ విధంగా జవాబుదారీతనంతో పనిచేయగలరు?. ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో రాష్ట్ర సర్కార్ విఫలమైంది. ఇకనైనా అర్హులకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇళ్లను అందించాలి" అని లేఖలో బండి సంజయ్ డిమాండ్ చేశారు.

## మోగిన నగారా!

-మొదటిపేజీ తరువాయి




ప్రకటించింది. ఫిబ్రవరి 3న ఎన్నికల నిర్వహణకు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు చెప్పింది. ఫిబ్రవరి 3 నుంచి 10 వరకూ నామినేషన్ల స్వీకరించనున్నట్లు వెల్లడించింది. ఫిబ్రవరి 11న స్క్రూటినీ నిర్వహించనున్నట్లు తెలిపింది. నామినేషన్ ఉపసంహరణకు ఫిబ్రవరి 13 చివరి తేదీ అని పేర్కొంది. కాగా, ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించి మార్చి 3న ఫలితాలు వెల్లడించనున్నట్లు ప్రకటన జారీ చేసింది. కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎన్నికల కోసం షెడ్యూల్ విడుదల చేశారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం షెడ్యూల్ రిలీజ్ అయ్యింది. కాగా, ఖాళీ కానున్న ఈ మూడు స్థానాలకు ప్రస్తుతం జీవన్ రెడ్డి, కూర రఘోత్తమ్ రెడ్డి, అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇక, ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే రెండు పట్టభద్రుల, ఒక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు షెడ్యూల్ విడుదల అయ్యింది. ఫిబ్రవరి 27న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ మేరకు ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు తెలిపింది. ఫిబ్రవరి 27న ఎన్నికలు నిర్వహించి మార్చి 3న ఓట్ల లెక్కింపు చేయనున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. నోటిఫికేషన్ విడుదలైన తక్షణమే ఎన్నికలు జరగనున్న జిల్లాల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వస్తుందని ఎలెక్షన్ కమిషన్ ప్రకటన జారీ చేసింది. కాగా, ఏపీలో ఉమ్మడి ఉభయ గోదావరి, కృష్ణా- గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గాలకు, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం టీచర్స్ స్థానానికి పోలింగ్ జరగనుంది.

## సంపాదకీయం

# అవును నిజం.. చేదు నిజం!


పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల చివర్లో ప్రారంభమవుతున్నాయి. జనవరి 31న మొదలయ్యే తొలి విడత సమావేశాలు ఫిబ్రవరి 13 వరకు కొనసాగుతాయి. రెండవ విడత సమావేశాలు ఇంచుమించుగా నెల రోజుల తర్వాత మార్చి 10 మొదలై ఏప్రిల్ 4 వరకు కొనసాగుతాయి. తొలి విడత సమావేశాలు ప్రారంభం రోజున, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి ప్రసగిస్తారు. మర్నాడు, ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ 2025– 26 కు వార్షిక బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెడతారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం వరుసగా ఇది కావడం ఒక విశేషం అయితే, ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో ఎన్‌డిఏ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మోడీ 0.3 ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పూర్తి స్థాయి తొలి బడ్జెట్ కావడం మరో విశేషం. బాగుంది. అయితే, ఇలాంటి విశేషాలు ఎన్నున్నా, పార్లమెంట్' సమావేశాల పనితీరు, 'నానాటికీ తీసికట్టు నాగం భోట్లు' అన్నట్లుగా దిగజారుతోంది. అందుకే, పార్లమెంట్ సమావేశాల పట్ల రాజకీయ వర్గాల్లోనే కాదు, సామాన్యులలో కూడా ఆసక్తి సన్నగిల్లుతోంది. ప్రజా సమస్యలు, ప్రభుత్వ విధానాలను చర్చించి, పరిష్కార మార్గాలు చూపించవలసిన పార్లమెంట్' సమావేశాలు, తెల్ల ఏనుగులను తలపిస్తున్నాయనే విమర్శలను ఎదుర్కొంటున్నాయి. నిజానికి రంగులతో సంబంధం లేకుండా అధికార ప్రతిపక్షాలు రెండూ కూడా పార్లమెంట్‌కు ఇవ్వవలసిన గౌరవం ఇవ్వడం లేదు. ఏదో మొక్కుబడి తంతుగా, సమావేశాలు నిర్వహించడమే కానీ, పద్ధతిగా, ప్రజాస్వామ్య బద్ధంగా సభను నిర్వహించాలనే ఆలోచన, అటూ ఇటూ ఎటు కనిపించడం లేదు. అందుకే, ఎవరికీ వారు, సమావేశాల క్రతువను 'మమ' అనిపించి, ఓ పనైపోయింది అని అనుకుంటున్నారు. అందుకే, ప్రజల్లోనూ పార్లమెంట్, సమావేశాల పట్ల ముందున్న ఆసక్తి ఇప్పుడు కనిపించడం లేదు. సహజంగా పార్లమెంట్ సమావేశాలు, ప్రారంభమవుతున్నాయి అంటే, సమావేశాల్లో ఏయే అంశాలు చర్చకు వస్తాయి, ప్రజాసమస్యలు ఏ మేరకు చర్చకు వస్తాయి, అనే చర్చ జరుగుతుంది. ఇక బడ్జెట్ సమావేశాలు అంటే, వేరే చెప్పనక్కర లేదు. ప్రజలు ఏవేవో ఉహించుకుంటారు, ధరలు, పన్నులు, మౌలిక వసతులు, రాయితీలు ఇలా చాలా చాలా విషయాల్లో చాలా చాలా చర్చ జరురుగుతుంది. నిజానికి, ఇప్పుడు కూడా అలాంటి చర్చ జరుగుతూనే వుంది. అయితే, ఆ చర్చకు విలువ వుందా? గౌరవ పార్లమెంట్ సభ్యులు ప్రజల గళం వినిపించుకుంటారా? ప్రజా సమస్యలను చర్చించి, పరిష్కారాలు చూపుతారా, అసలు పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగుతాయా అంటే, అనుమానం అక్కర లేదు. అందుకే, దేశంలో రాజకీయ విలువలు దినదిన ప్రవర్ధమానంగా దిగజారుతున్నాయి'%ా%అనే మాట తరచు వినవలసి వస్తోంది. అవును. ఇది చాలా కాలంగా జరుగుతున్నదే, సర్వత్రా వినిపిస్తున్నదే. అందులో ఎవరికీ ఎలాంటి అనుమానం లేదు. అటు రాజకీయ నాయకులు, ఇటు రాజ్యాంగా నిపుణులు, చివరకు సర్వోన్నత న్యాయస్థానం మొదలు సామాన్య మానవుల వరకు అందరిదీ అదే మాట, అదే అభిప్రాయం. నెహ్రూ నుంచి మోడీ వరకు పాలనా పగ్గాలు ఎవరి చేతిలో ఉన్నా, దేశంలో రాజకీయాలు, రాజకీయ విలువల ఏటికేడాది దిగజారుతూనే ఉన్నాయి. గత సంవత్సరం చివర్లో జరిగిన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు, ఎంత సుందర ముదనష్టంగా సాగాయో, ఏ స్థాయికి దిగజరాయో, వేరే చెప్పనక్కరలేదు. మన మీద మనకే అసహ్యం కలిగే స్థాయిలో పార్లమెంట్, పార్లమెంట్ ప్రాంగణం వేదికగా అనేక జుగుత్సాకర సంఘటనలు చోటు చేసుకున్నాయి. గౌరవ ఎంపిలు ఒకరిని ఒకరు తోసుకుని, కొట్టుకుని పార్లమెంట్ ప్రాంగణాన్ని 'పవిత్రం' చేశారు. ఇంత చేసి, చివరకు పార్లమెంట్, శీతాకాల సమావేశాలు ఏమైనా సాధించాయా అంటే. హళ్లికి హళ్లి సున్నకు సున్న. సమావేశాలు ప్రజాధనం వృథా కావడం మినహా మరో ప్రయోజనం జరిగింది లేదు. అవును, గత సంవత్సరం చివర్లో నవంబర్ 25 డిసెంబర్ 20 వరకు జరిగిన పార్లమెంటు శీతాకాల సమావేశాలు, సదరు సంవత్సరంలో జరిగిన సమావేశాల్లో అత్యంత అనుత్పాదక' సమావేశాలుగా ముగిసిపోయాయి. ప్రముఖ వ్యాపారవేత్త అదానీ అస్తుల వివాదంతో మొదలైన శీతాకాల సమావేశాలు, చివరకు రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్'పై హెూం మంత్రి అమిత షా చేసిన వ్యాఖ్యల వివాదంతో ముగిసిపోయాయి. ఇక్కడ ఎవరి వాదన ఏమిటి? ఏది మంచి, ఏది చెడు? అనే విషయాన్ని పక్కనపెడితే, దినదిన ప్రవర్ధమానంగా దిగజారుతున్న పార్లమెంట్' పని తీరుకు శీతాకాల సమావేశాలు ప్రత్యక్ష ఉదాహరణగా నిలిచాయి. ఈ సమావేశాలు, మరో మైలు రాయిని కూడా దాటాయి. ఇంతకు ముందెన్నడూ లేని విధంగా అధికార, ప్రతిపక్ష సభ్యులు పార్లమెంట్ ప్రాంగణంలో, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్' పై తమకు గల గౌరవాన్ని చాటుకునేందుకు పోటాపోటీగా ధర్నాలు, ప్రదర్శనలు నిర్వహించారు. ఒకరి నొకరు తోసుకున్నారు. ఒక మాజీ మంత్రి సహా ఇద్దరు అధికార బిజెపి సభ్యులు గాయాలతో ఆసుపత్రికి చేరారు. ఆ విధంగానూ 2024 పార్లమెంట్ శీతాకాల సమావేశాలు మరో మలిన చరిత్ర సృష్టించాయి. అదలా ఉంటే, పార్లమెంట్ సమావేశాల సమయం వృథా కారణంగా కోట్ల రూపాయల ప్రజాధనం వృథాగా కొట్టుకుపోతోంది. పార్లమెంట్ ఉభయ సభల నిర్వహణకు నిమిషానికి రెండున్నర లక్షల రూపాయలు ఖర్చవుతాయని ప్రజాస్వామ్య పరిరక్షణ సంస్థల లెక్కలు చెపుతున్నాయి. మొన్నటి శీతాకాల సమావేశాల్లో మొత్తం 65 గంటల 15 నిముషాల సమయం వృథా అయింది. అంటే రూ. 97,87,50,000 వృథా అయింది. నిజానికి, గత సంవత్సరం ఆఖర్లో జరిగిన శీతాకాల సమావేశాలు మాత్రమే, కాదు, అంతకు ముందు జరిగిన పార్లమెంట్ సమావేశాలు ఏవీ కూడా సజావుగా సాగిన సందర్భం ఏదీ లేదు. అంతే కాదు, రేపటి బడ్జెట్ సమావేశాలు సహా, భవిష్యత్ సమావేశాలు అయినా సజావుగా జరగాలని కోరుకోవచ్చును గానీ, అలాంటి సంకేతాలు అయితే, కనిపించడం లేదు. అందుకే, నిజానికి ముందు ముందు మన ప్రజాస్వామ్యం, మరింత అధ్వాన స్థితికి దిగజారినా ఆశ్చర్యపోనవసరం లేదని అంటున్నారు. అలాగే, రాను రాను రాజు గుర్రం అన్నట్లు రాను రాను మన ప్రజాసామ్యం ప్రశ్నార్థకంగా మారుతోంది. ఇది నిజం. చేదు నిజం..

# ఆహారం విషయంలో గాంధీ నియంత్రణలు



కొల్లాయి గట్టి, చేత కర్రబట్టి, నూలు వడకి, మురికివాడలు శుభ్రం చేసి, అన్ని మతాలూ, కులాలూ ఒకటే అని చాటి, రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించిన జాతి పిత మహాత్మా గాంధీజీ. మహాత్ముడనీ, జాతిపిత అనీ పేరెన్నిక గన్న ఆయన ఆంగ్లేయుల పాలన నుండి భారత దేశానికి స్వాతంత్ర్యము సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు. 20వ శతాబ్దిలోని రాజకీయ నాయకులలో అత్యధికంగా మానవాళిని ప్రభావితము చేసిన రాజకీయ నాయకునిగా గుర్తింపు పొందారు ఆయన. జాతిపిత మహాత్మాగాంధీ శారీరకంగా దుర్బలుడు అయినా, మానసికంగా మేరు నగధీరుడు. అహింస, సహాయ నిరాకరణ ఉద్యమం లాంటి విషయాల్లో ఆల్బర్ట్ ఐన్‌స్టీన్, మార్టిన్ లూథర్ కింగ్, నెల్సన్ మండేలా, బరాక్ ఒబామా లాంటి ఎందరో మేధావులకు ప్రేరణగా నిలిచిన గాంధీ జీవితంలో ఆరోగ్య రక్షణ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు, ఆచరణ పద్ధతులు ఉండేవి. దేశ స్వాతంత్ర్య సాధన యే ఏకైక లక్ష్యంగా, సత్యాగ్రహమే ఆయుధంగా, అహింసా మార్గంలో పయనించి, నిరంతరం అంకిత భావంతో పోరాటాలను నడిపించి, పలు మార్లు జైలు పాలైనా, ఆహారపు అలవాట్లను ఖచ్చితంగా ఆయన పాటించారు. అసలైన విలువ అనేది మన ఆరోగ్యంలోనే ఉంటుంది. అందుకే ఆరోగ్యమే మహాభాగ్యము" అని అంటుండే వారు.. గాంధీజీ ఐదేళ్ల పాటు పండ్లు, గింజలు, నట్స్ మాత్రమే తిన్నారు. కానీ ఆరోగ్య సమస్యలు రావడంతో శాకాహారం తీసుకోవడం ప్రారంభించారు. ఆహారం విషయంలో గాంధీజీ దశాబ్దాల పాటు ప్రయోగాలు చేశారు. "ది మోరల్ బేసిస్ ఆఫ్ వెజిటేరియనిజం, గాంధీ డైట్ అండ్ డైట్ రిఫార్మ్స్, కీ టు హెల్త్ " అనే పుస్తకాలు కూడా రచించారు. సాత్వికాహారంతో మనిషి బుద్ధి వికసిస్తుందని గాంధీగారు త్రికరణ శుద్ధితో విశ్వసించే వారు.లండన్ లోనూ గాంధీ శాకాహారి గానే ఉండేవారు. విధి లేక శాకాహారం తినడం కాదు, లండన్ లో స్వయంగా గాంధీ శాకాహారాన్ని ఎంపిక చేసుకున్నారని, తన రూమ్మేట్ సహాయంతో "లండన్ వెజిటేరియన్ సొసైటీ" ఉందనే వాస్తవం కూడా గాంధీజీ తెలుసు కున్నారని,చివరకు గాంధీ, ఆయన మిత్రుడు వారి నెం.52, సెయింట్ స్టీఫెన్స్ గార్డన్, బేస్ వాటర్ హెూమ్, లో మిత్రులకు పప్పుల చారు, అన్నం, ఎండు ద్రాక్షలతో విందు చేసేవారని "గాంధీ బిఫోర్ ఇండియా" అనే పుస్తకంలో చరిత్రకారుడు రామచంద్రగుహ వివరంగా రాశారు. ఇక గాంధీ డైట్ అండ్ డైట్ రిఫార్మ్స్, ది మోరల్ బేసిస్ ఆఫ్ వెజిటేరియనిజమ్, కీ టు హెల్త్ అనే పుస్తకాలు కూడా రచించారు. గాంధీజీ ఉద్దేశ్యంలో మంచి ఆహారపు అలవాట్లు అనేవి మంచి ఆరోగ్యానికి తప్పనిసరి. ఒక్కో వ్యక్తి శరీరం దాని తత్వాన్ని బట్టి, ఒక్కో రకమైన ఆహారానికి అలవాటు పడుతుంది. కాబట్టి, దానికి అనుగుణం గానే మనిషి ఆహారపు అలవాట్లను చేసు కోవాలి. తాను శాకాహారానికే ప్రాధాన్యం ఇస్తానని గాంధీజీ చెప్పేవారు. శాకాహారం లోకి పాలు, పాల ఉత్ప త్తులను కూడా చేర్చాలని గాంధీజీ అనేవారు. పాలు, పాల ఉత్ప త్తులను ఆరేళ్ళ పాటు సేవించక పోవడం వల్ల విరోచనాలతో బాధ పడ్డాననీ, కట్టె పోగులా తయారయ్యా ననీ, ఎంత మంది సలహా ఇచ్చినా మందులు తీసుకొన లేదని, మేక పాలను తాగడం వల్ల తాను మళ్ళీ మామూలు స్థాయికి చేరు కున్నాననీ, గాంధీజీ తన ఆత్మ కథలో వివరించారు. గాంధీ తొలుత పాల పదార్థాలకు దూరంగా ఉండేవారు. కేవలం ఒక వెజిటేరియన్‌గానే ఉండాలని కోరుకొనేవారు. అయితే సమయానుసారం తన ఆహారపు అలవాట్లలో మార్పులు సంభవించాయి. పాల ఉత్పత్తులను మానేయాలని గాంధీజీ భావించారు. కానీ ఆరోగ్యం దెబ్బ తినడంతో తన నిర్ణయాన్ని మార్చుకున్నారు. తర్వా మేకపాలు తాగడం ప్రారంభించారు. తాజా మేక పాల కోసం కొన్ని సందర్భాల్లో ప్రయాణాల్లోనూ ఆయన వెంట మేకను తీసుకెళ్లేవారు.. వైద్యుడి సలహా మేరకు మేక పాలను తన డైట్‌లో భాగంగా చేసు కున్నారు. ఆహారం అనేది ప్రాణాన్ని నిలబెట్టేందుకే అయినప్పటికీ, మితాహారం, సాత్వికాహారం వల్ల మనిషిలో ఆలోచనా శక్తి పెరుగుతుందని గాంధీగారు విశ్వసించేవారు. పాలు సంపూర్ణ ఆహారం కావడం వల్ల దేహం ఎదుగుదలకు కావల్సిన మాంస కృతులు, విటమిన్లు లభ్యమవుతాయని, అలాగే, తృణ ధాన్యాలు, వరి, జొన్న, రాగులు వంటివి కూడా శరీరానికి బలం ఇస్తాయని గాంధీజీ విశ్వసించేవారు. ఆయన ఆహారంలో ఒక లీటరు మేక పాలు, 150 గ్రాముల చిరు ధాన్యాలు, 75 గ్రాముల ఆకుకూరలు, 125 గ్రాముల కాయగూరలు, 25 గ్రాముల సలాడ్లు, 40 గ్రాముల నెయ్యి, 40 గ్రాముల పంచదార ఉండేటట్లు చూసు కున్నారు. భుక్తా యాసం వచ్చేవరకూ ఆహారం తీసుకోవడం, అతినిద్ర, అలసత్వం మనిషికి శత్రువులని ఆయన తరచూ అనే వారు. భోజనం వేళ దాటి పోయిన తర్వాత చిరు ఆకలి అనిపిస్తే ఆయన వేరుశనగ గుళ్ళు తినేవారు. సబర్మతిలో ఆహారం అంటే ఉడికించిన వంకాయ, బీట్రూట్, మరి కొన్ని కూరగాయలు, వెన్న లేని రొట్టె.. నెయ్యి కూడా ఉండదను, దాన్ని మందులాగా కష్టపడి తినే వారన్న విషయాలు గ్రంథ స్థాలు. వెల్లుల్లిని పేదవారి కస్తూరి అని పిలుస్తారని గాంధీ పొర్కొన్నారు. చివరి దశకాల్లో గాంధీ చాలా ఆహారపు అలవాట్లను విడిచిపెట్టారు. మసాలా దినుసులు మానివేశారు. ఉడికించిన కాయ గూరలు మాత్రమే తినేవారు. ఉల్లి, వెల్లుల్లి లేకపోతే గ్రామీణులు ఇంకేం తింటారని కూడా ప్రశ్నిస్తారు. తల్లితండ్రులు తమ పిల్లలకు బలవర్ధకమైన ఆహారాన్ని పెట్టాలనీ, పిల్లల చదువు విషయంలోనే కాకుండా, ఆహార, విహారాల విషయంలో తగిన శ్రద్ధ తీసుకోవాలని గాంధీజీ ప్రబోధించారు. బాల్యం నుంచే వారికి మంచి అలవాట్లు అబ్బేట్టు చూడాల్సిన బాధ్యత తల్లితండ్రుల దేనని ఆయన అన్నారు. భారత స్వాతంత్ర్య సమరం సాగుతున్న సమయంలో మహాత్మ గాంధీ అనేకసార్లు నిరాహారదీక్షను పాటించారు. దాదాపు 17 సార్లు ఉపవాసాన్ని ఒక వ్రతంగా స్వీకరించారు. అత్యధికంగా 21 రోజులు కేవలం తక్కువ మోతాదులో ద్రవాలను మాత్రమే తీసుకుంటూ నిరాహారదీక్ష చేశారు. తన అహింస సిద్ధాంతాల్లో భాగంగా ఈ అంశం గురించి పేర్కొన్నారు. పలువురు ఆయుర్వేద వైద్య నిపుణుల ప్రకారం స్థూల కాయాన్ని తగ్గించుకోవడం, రక్తపోటును నియంత్రించు కోవడం, కొవ్వును తగ్గించు కోవడం లాంటివన్నీ కూడా పలు ఉపవాస నియమాల వల్ల సాధ్యమే. శారీరక శక్తి కోసం తినడం ఎంత అవసరమో, మానసిక శక్తికోసం మనసును ప్రశాంతంగా ఉంచుకోవాలనీ, గాంధీజీ నిరంతరం ధ్యానంలో నిమగ్నమయ్యే వారనీ, ఆయన మానసిక శక్తిలోని అసలు రహస్యమని పలు సందర్భాలలో గాంధీ చెప్పేవారు. మనిషి తన మానసిక ప్రశాంతతతో పాటు శారీరక ప్రశాంతతను పెంపొందించుకోవడం కోసం ధ్యానం చేయడం అలవాటు చేసుకోవాలన్నది గాంధీ సిద్ధాంతం. ఆయన ప్రతీ రోజు ధ్యానం చేసేవారు. మరియు ఎక్కువ సేపు ప్రార్థన చేసేవారు. ఆయుర్వేదం ప్రకారం కూడా ధ్యానం చేయడం వలన మానసిక రుగ్మతలు దూరం అవుతాయని చెపుతారు. గాంధీజీ ప్రబోధించిన అనేక విషయాలను ఆరోగ్య వికాసానికి ముడి పెడితే కొన్ని మంచి విషయాలను తెలుసు కోవచ్చు. ఉదాహరణకు నిద్రలేమిని అరికట్టడం అనే విషయాన్ని గురించి తరిచి చూస్తే. గాంధీ కూడా తొలుత కేవలం నాలుగు నుండి అయిదు గంటలు మాత్రమే నిద్రకు కేటాయించేవారు. అయితే తర్వాత రాత్రిళ్లు ఎక్కువ సేపు మేల్కొని ఉండకుండా, వేగంగా నిద్రపోవడం మరియు వేగంగా నిద్రలేవడం అనే నియమానికి కట్టుబడి ఉండేవారు. సూర్యోదయానికి ముందు నిద్రలేచి ధ్యానం చేయడం వలన శరీరంలో ఒక ఉత్తేజం ప్రారంభమై, ప్రతికూల ఆలోచనలకు దూరంగా ఉండ గలుగుతామని ఈ ఉదాహరణ చెబుతోంది. అలాగే దండీ మార్చ్ చేసిన బాపూజీ జీవితం నుండి ఆ అంశాన్ని ఉదాహరణగా తీసుకుంటే, నడక వలన కలిగే ఉపయోగాలు తెలుసు కోవచ్చు. గుండె బలహీనతను తగ్గించు కోవడం, కొవ్వు కరిగించుకోవడం, పక్కటెముకలు పటిష్ట పడేలా చూసు కోవడానికి నడక ఎంతగానో ఉపయోగ పడుతుంది. కనుక ప్రతీ వ్యక్తి రోజుకు ఎంతోకొంత దూరం నడవడం తప్పని సరిగా భావించాలి. గాంధీజీ నూరు శాతం శాకాహారి. మితాహారి. మిత భాషణుడు. గాంధీజీ 46.7 కిలోల బరువు ఉండేవారు. ఎత్తు 1.64 మీటర్లు. 78వ ఏట ఆయన నాథూరామ్ గాడ్సే జరిపిన కాల్పుల్లో మరణించారు.

# కుష్టువ్యాధిపై సామాజిక స్పృహ




కుష్టు వ్యాధి బారిన పడిన ప్రజల సంరక్షణ కోసం మహాత్మా గాంధీ చేసిన నిస్వార్థ ప్రయత్నాలు, పడిన శ్రమను గుర్తుగా ఆయన వర్ధంతి అయిన 30 జనవరిని కుష్టు వ్యాధి నివారణ దినోత్సవంగా జరుపుకుంటారు. కుష్ఠు వ్యాధి మైకో బ్యాక్టీరియా లెప్రే అనే బ్యాక్టీరియా వల్ల సోకుతుంది. ఈ వ్యాధికి సకాలంలో చికిత్స చేయించు కోకపోతే అది పెరిగి చర్మానికి, నరాలకు, కాళ్లు, చేతులు, కళ్లకు హాని కలిగిస్తుంది. ముఖ్యంగా చర్మానికి, నరాలకు సోకుతుంది. చాలా నెమ్మదిగా వ్యాధి లక్షణాలు బహిర్గత మవుతాయి. ప్రారంభ దశలో గుర్తించి మల్టీ డ్రగ్ థెరఫీ తీసుకుంటే వ్యాధి అంగ వైకల్యానికి దారి తీయదు. చికిత్స పూర్తయిన, చికిత్స తీసుకుంటున్న రోగుల్లో అంగవైకల్యం ఉంటే శస్త్ర చికిత్స ద్వారా సరిచేయవచ్చు. ఈ వ్యాధిని రెండు రకాలుగా గుర్తించి వాటికి వైద్యాన్ని అందిస్తారు. మొదటగా ఎంబీ (మల్టీ బ్యాచ్‌లరీ) అంటే మచ్చల సంఖ్య, స్పర్శ కోల్పోయిన వారికి ఏడాదిపాటు చికిత్స అందిస్తారు. రెండోది పీబీ (పాసి బ్యాచులరీ) ఇది కూడా మచ్చల సంఖ్య, స్పర్శ కోల్పోయిన వారికి ఆరు నెలలపాటు చికిత్స అందిస్తారు. 20శాతం మానవుడికి ఇది అంటువ్యాధి. ఈ వ్యాధి కేవలం బ్యాక్టీరియా ద్వారానే (దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు) మాత్రమే సోకుతుంది. ఈ వ్యాధి లక్షణాలు బయట పడటానికి 6 నెలల నుంచి 20ఏండ్ల సమయం పడుతుంది. ఈ సమయాన్ని ఇంక్‌పేషెంట్ పీరియడ్ అని అంటారు. వ్యాధి అభివృద్ధి లక్షణాలలో నరాల, శ్వాసనాళ, చర్మం, కళ్ళు క్షీణించడం ఉంటాయి, దీనివల్ల నొప్పి తెలుసుకునే సామర్థ్యం కోల్పోవడం, పునరావృత గాయాల కారణంగా అంత్య భాగాల పూర్తిగా దెబ్బతింటాయి. బలహీనత మరియు చూపు పేలవంగా ఉంటుంది. శరీరంపై పాలిపోయిన లేదా రాగి రంగు మచ్చలు, మచ్చలపై స్పర్శ లేక పోవడం , నొప్పి తెలియకుండా ఉండడం, పాదాలు, చేతులు, వేళ్ల తిమ్మిర్లు ఉన్నా, చర్మం దళసరిగా మారడం, చర్మం.. ముఖ్యంగా ముఖం నూనె రాసినట్లుగా నిగనిగలాడుతూ కనిపించడం ప్రధాన లక్షణాలు కనిపిస్తాయి. కుష్టు వ్యాధి వంశపారంపర్యం కాదు. ఈ వ్యాధి ఎవరికైనా రావచ్చు, వయస్సు, లింగ భేదం లేదు. 1940లో కుష్టు వ్యాధి నివారణకు డప్సోన్ కనుగొనబడే వరకు కుష్టు వ్యాధి చికిత్స కోసం చౌల్మూగ్ర నూనెను వాడేవారు. 1970లో కుష్టు వ్యాధి నయంచేయడానికి రిఫాంపిసిన్, చలోఫజీమైన్ మరియు డప్సోన్ లతో కలసి ఉన్న బహుళ ఔషధ చికిత్స కనుగొన బడినప్పటికీ, 1982నుండి ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సుల మేరకు విస్తృతంగా వాడుకలోకి వచ్చింది. 1995 నాటికి ప్రపంచవ్యాప్తంగా సుమారు రెండునుంచి మూడు మిలియన్ల మంది ఈ వ్యాధికి గుర్తై, వికలాంగులుగా మారినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికలు పేర్కొంటు న్నాయి. గత రెండున్నర దశాబ్దాల కాలంలో సుమారు 15 మిలియన్ల మంది వ్యాధిగ్రస్తులకు చికిత్స చేసి వ్యాధిని తగ్గించారు. ముదిరిన స్థాయిలో ఉండే కుష్టు వ్యాధి గురించి ఇప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా అనే రకాల అపోహలు ఉన్నాయి. వీటిని ఏజ్ ఓల్డ్ సోషల్ స్టిగ్మా అని కాని లెప్రసీ స్టిగ్మా అని కాని వ్యవహరిస్తుంటారు. ఈ స్టిగ్మా కారణంగానే బాధితులు తొలి దశలోనే స్వయంగా చికిత్సకు వైద్యుల వద్దకు రావడానికి జంకుతుంటారు. అందుకే ప్రజలలో కుష్టు వ్యాధిపై అవగాహన పెంపొందించాలి. వ్యాధి బారినపడ్డ వారికి అవసరమైన మేరకు సాధారణ మరియు ఉచిత చికిత్స అందించడానికి చర్యలు గైకొనాలి. వ్యాధి బారిన పడిన వ్యక్తికి చర్మంపై వచ్చే పుళ్ళు మరియు నరాల బలహీనత వల్ల భౌతిక లోపాల విషయంలో మానసిక ధైర్యం పెంపొందించడానికి కృషి చేయాలి. వ్యాధి బారిన పడిన వారందరికీ అవసరమ్కెన శ్రద్ధ, చికిత్సతో పాటు పునరావాసం కల్పించే చర్యలు తీసుకోవాలి. కుష్టు వ్యాధి నివారణలో భారతదేశం విజయవంతమైన కృషి చేస్తున్నది. 1955లో జాతీయ కుష్టు వ్యాధి నియంత్రణ కార్యక్రమం, 1983లో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనా కార్యక్రమం ప్రారంభించింది. 1983 నుండి దశల వారీగా బహుళ ఔషధ చికిత్స నిర్వహిస్తూ, 2005లో 10000 మంది జనాభాకు 0.95 మంది చొప్పున మాత్రమే ఉండేట్టుగా 31 డిసెంబర్ 2005 నాటికి కుష్టు వ్యాధి నివారణ జరిగింది. కుష్టు వ్యాధిని, 10000 మంది జనాభాకు ఒకరి వరకు తగ్గించడం ప్రపంచ వ్యాప్తంగా అంగీకరించారు. మార్చి 2011లో ప్రాబల్యం రేటు 10000 జనాభాకు నుంచి 0.69 వద్ద నిలిచింది. 2012 నుండి ప్రత్యేక చర్యలకు ప్రణాళిక చేపట్టడం జరిగింది.

# ప్రభావిత ప్రాంతాల ప్రజల సమస్యలు పరిష్కరించాలి

= స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

= మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్

**అగ్నిధార న్యూస్,( రామగుండం):** ఎన్టీపీసీ స్టేజ్ -2 ప్లాంట్ విస్తరణలో ప్రభావిత ప్రాంతాల ప్రజల సమస్యలు పరిష్కరించాలని, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ గారు కోరారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గారు వినతి పత్రం అందించారు. అనంతరం కోరుకంటి చందర్ గారు మీడియాతో మాట్లాడారు. ఎన్టీపీసీ ప్రాజెక్టు ఎర్పాటు కోసం గతంలో 10 వేల ఎకరాలు సేకరించిందని... మళ్ళీ 600 ఎకరాలు భూసేకరణ చేస్తున్నదన్నారు. గత పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణకు ఇప్పుడు తేడా ఉందని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో పోలీస్ పహారా నడుమ ప్రజ అభిప్రాయ సేకరణ నడుస్తుందన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ అంటే ప్రజల నుండి అభిప్రాయాలు తీసుకోవాలన్నారు. ప్రభావిత ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించాలి అని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తుందన్నారు. బద్రిపల్లి, మల్యాలపల్లి, యాష్ ప్లాంట్‌తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. పోలీస్ కమిషనరేట్ పక్కన ఖాళీ స్థలం లో ప్రభావిత గ్రామాల ప్రజలను తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కుమ్మరి శ్రీనివాస్ నారాయణదాసు మారుతి, నూతి తిరుపతి, ఇరుగురాళ్ల శ్రావణ్, వడ్లకొండ మహేందర్ పాల్గొన్నారు.



# ప్రజాభిప్రాయ సేకరణనా... పోలీసుల నిర్బంధమా...?

**నియంతృత్వ పోకడలు మానుకోక పోతే ప్రజా వ్యతిరేకత తప్పదు..**

**స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలి...**


**అక్రమ నిర్బంధాలు కొనసాగించడమే ప్రజాభిప్రాయ సేకరణనా...?**

**రామగుండం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి...**



అగ్నిధార న్యూస్ ,(రామగుండం)బీ ఎన్టీపీసీ అధికారులు తూతూ మంత్రంగా ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టి పోలీస్ నిర్బంధాలను కొనసాగించారని ఎన్టీపీసీ అధికారుల తీరుపై ప్రధాని, రాష్ట్రపతికి ఫిర్యాదు చేస్తామని బిజెపీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జీ కందుల సంధ్యారాణి అన్నారు. ఈ మేరకు సంధ్యారాణి మాట్లాడుతూ ఎన్టీపీసీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం తూతూ మంత్రంగా చేపట్టారని విమర్శించారు. పోలీసు నిర్బంధంలో అధికారులు చేతులు దులుపుకున్నరని అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో బీజేపీ మహిళా నేత అయిన నాకు మైక్ ఇవ్వకుండా అవమానించారని తెలిపారు.కార్యక్రమం చివరి సమయంలో ఎవరు లేని సందర్భంలో నియోజకవర్గ స్థాయి మహిళా నేతను పిలవడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. సమస్యలు, డిమాండ్లు తెలియజేసే హక్కు కల్పించని అధికారులు స్థానికులకు న్యాయం చేస్తామంటే ఎలా నమ్మాలి అని ప్రశ్నించారు. తాత్కాలికంగా అడ్డుకున్న ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం ఆగదని స్పష్టం చేశారు.స్థానికులకే కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.అత్యధిక సిఎస్ఆర్ నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేయాలని అన్నారు. విద్యా, వైద్యం నిరంతరం కొనసాగాలని అన్నారు. ఎన్విరాన్మెంటల్ పబ్లిక్ హియరింగ్ రిపోర్ట్ ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.గతంలో ఏర్పాటు చేసిన ప్లాంట్ విషయంలో ఎన్టీపీసీ యాజమాన్యం రైతులకు ఇచ్చిన మాట తప్పిందని విమర్శించారు. యాజమాన్య మానసరిస్తున్న నియంతృత్వ పోకడల వల్ల వందలాది మంది రైతులు నష్టపోయే పరిస్థితిలు నెలకొన్నాయని ఎన్టీపీసీ యాజమాన్యం వైఖరి మార్చుకోవాలని హితవు పలికారు. ప్రజాభిప్రాయ సేకరణ పేరుతో రైతులను గ్రామస్తులను స్థానికులను అనుమతించకుండా నిర్బంధాలను కొనసాగిస్తూ మొండి వైఖరి కొనసాగించడంపై సంధ్యారాణి మండిపడ్డారు. మళ్లీ భూసేకరణ పేరుతో ధగా చేసేందుకు ఎన్టీపీసీ యాజమాన్యం మరో ఎత్తుగడ వేసిందన్నారు. యాజమాన్యం అనుసరిస్తున్న విధానాలను రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజలంతా ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ప్రజా వ్యతిరేకత ఉన్న ఎన్టీపీసీ యాజమాన్యం ప్రజా సేకరణ ఏ విధంగా చేపడుతుందని ప్రశ్నించారు. ఇప్పటికైనా తమ తీరును మార్చుకొని ప్రజా ఆకాంక్షల కనుగుణంగా ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టి ప్రజల హామీలను నెరవేర్చాలని సంధ్యారాణి డిమాండ్ చేసారు. మరోవైపు ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని జిల్లా కలెక్టర్ స్థానిక రైతులకు ప్రజలకు తెలపడంతో తమ సమస్యలను విన్నవించడానికి వినతిపత్రాలతో కలెక్టర్ వద్దకు వెళుతున్న సమయంలో పోలీసులు ఆపివేసి తమ వద్ద ఉన్న వినతి పత్రాలను లాక్కొని ఇష్టానుసారంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా ఎన్టిపిసి యాజమాన్యం భూ నిర్వాసితులకు ఇచ్చిన అగ్రిమెంట్ ప్రకారం విద్య ఉద్యోగ అవకాశాలను కల్పించాలని సంధ్యారాణి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# గైర్హాజరు కార్మికులకు కౌన్సిలింగ్ కార్యక్రమం



**అగ్ని ధార న్యూస్. మందమర్రి మండలం జనవరి 29. :** కే.కే 5 గని పై మేనేజర్ ప్రవీణ్ గైర్హాజరు కార్మికులు విధులకు హాజరు కావాలని నాగాల పేరిట ఉద్యోగాలు కోల్పోవద్దని కేకే 5 గని మేనేజర్ ప్రవీణ్ తెలిపారు.బుధవారం కేకే 5 గని పై గైర్హాజరు కార్మికులకు కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా.. వారిని ఉద్దేశించి మేనేజర్ మాట్లాడుతూ... ఏ సంస్థలో లేని విధంగా సింగరేణిలో మంచి వేతనాలు ఉన్నాయని తెలిపారు. కార్మికులకు విధుల వద్ద ఏమైనా ఇబ్బందులు ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. అంతే కాకుండా ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నా ఇతరులకు చెప్పడం ద్వారా.. పరిష్కారానికి మార్గం దొరుకుతుందని అన్నారు. కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయంలో నుండి,కార్పొరేట్ కార్యాలయం నుండి గైహాజకు సంబంధించి సర్కులర్ వచ్చిందని తెలిపారు.దీనిలో భూగర్భ కార్మికులు ప్రతినెల 16 మాస్టర్లు ఉపరి తల కార్మికులు 20 మస్టర్లు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. గైహాజర్ కార్మికులకు ప్రతినెల కౌన్సిలింగ్ ఉంటుందని చెప్పారు. తరచూ.. విధులకు గైర్హాజరు అయి మస్టర్లు లేక డిస్మిస్ అయ్యే అవకాశాలు అధికంగా ఉంటాయని తెలిపారు. దీనితో డిస్మిస్ కార్మికుల కుటుంబాలు రోడ్డున పడతాయని దీనిని అర్థం చేసుకోవాలని అన్నారు.అనారోగ్యం తో పాటు, ప్రమాదాల బారిన పడి గాయాలు మానిన ఒళ్ళు నొప్పులు ఉన్నటువంటి కార్మికులు వారి పరిస్థితిని తనతో పాటు పై అధికారుల దృష్టికి తీసుకు వెళితే కొద్ది రోజులు సర్ఫేస్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు.పని లేకుండా విధులకు గైహాజరవుతూ.. అటు వారి కుటుంబాల కు ఇటు సింగరేణి సంస్థకు భారం కావద్దని విజ్ఞప్తి చేశారు. గైహాజర్ కార్మికు లు విధులకు హాజరయ్యేందుకే ఈ అవగాహన కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని చెప్పారు. వారిలో మార్పు వచ్చి విధులకు హాజరయ్యే వరకు కౌన్సిలింగ్ కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రక్షణాధికారి రమేష్ సంక్షేమ అధికారి మాస్కుల కార్తీక్, ఆఫీస్ సూపరిన్ టెండెంట్ బుచ్చయ్య గుర్తింపు సంఘం పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# అడిషనల్ కలెక్టర్ నీ కలిసిన మానవ హక్కుల కమిషన్ గోవిందు శ్రీను



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** నాగర్ కర్నూల్ కలెక్టర్ కార్యాలయం లో అడిషనల్ కలెక్టర్ నీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన తెలంగాణ మానవ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోవిందు శ్రీనివాసులు, ఈ కార్యక్రమంలో,పోల బాలకృష్ణ , సాయిరాజు,తదితరులు పాల్గొన్నారు.

# శక్తిపీఠం జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :**శక్తిపీఠాలలో ఒక్కటైనా అలంపూర్ జోగులాంబ అమ్మవారిని మాజీ మంత్రినిరంజన్ రెడ్డి ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయములో జరుగుతున్నహోమం,పూర్ణాహుతి యందు పాల్గొన్నారు, ఆలయ చైర్మన్ కొంకల.నాగేశ్వర్ రెడ్డి, E.O పురేందర్ ఆలయ మర్యాదలతో ఆహ్వానించి ఘనంగా సన్మానించారు.

అర్చకులు అర్చకులు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ దేశములో ఉన్న అష్ట శక్తిపీఠాలలో జోగులాంబ అమ్మవారు అత్యంత మహిమాన్విత శక్తివంతమైన దేవత అని ప్రపంచ భక్తులు ఎక్కువగా వచ్చే ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. జోగులాంబ దేవాలయం అభివృద్ధి కోసం ఆనాటి సి.ఎం.కె.సి.ఆర్ ప్రత్యేక చొరువ చూపారని అన్నారు.నిరంజన్ రెడ్డి వెంట సుల్తానపూర్.మధుసూదన్ రెడ్డి,మోహన్ రెడ్డి సింగిల్ విండో ఛైర్మెన్,జయరాములు మాజీ సర్పంచ్ తదితరులు ఉన్నారు.

# చెన్నకేశవ ఉత్సవాలకు హాజరు కావాలని ఎమ్మెల్యేకి ఆహ్వానం



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** హైదరాబాద్ లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ని వారి నివాసంలో మార్చాల గ్రామానికి చెందిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం కమిటీ సభ్యులు కలవడం జరిగింది. రథసప్తమి సందర్భంగా ఫిబ్రవరి 3 నుంచి 6 వరకు శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరవ్వాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఎమ్మెల్యే ని కలిసినవారిలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ సభ్యులు మేకల పాండు, మేకల కురుమయ్య, నాగిళ్ళ మణిపాల్, తలారి పురుషోత్తం, రాగుల కిరణ్, గోరటి కిరణ్, మహేష్ తదితరులు ఉన్నారు. అదే విధంగా రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్, టీపీసీసీ అధికార ప్రతినిధి బాలాజీసింగ్ కి, రాష్ట్ర ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ కి, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు ఇందిరా శోభన్ కి, బీఆర్ఎస్ నాయకులు ఉప్పల వెంకటేష్ కి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలను అందజేసి ఆహ్వానించామని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

# అస్వస్థతకు గురైన ఏసిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్...



**పరామర్శించిన ఏఐటియుసి నాయకులు...**


**అగ్ని ధార న్యూస్ ( రామగుండం):** సింగరేణి ఏరియా హాస్పిటల్ ఏసిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్ అస్వస్థతకు గురయ్యారని, ఆరోగ్యం బాగా లేదని తెలిసి బుధవారం గోదావరిఖని ఏరియా హాస్పిటల్ కి వెళ్లి కిరణ్ రాజ్ ను ఏఐటియుసి నాయకులు పరామర్శించారు. పరామర్శించిన వారిలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, నాయకులు మాదన మహేష్, రంగు శ్రీను, ఎస్. వెంకట్ రెడ్డి, కన్నం లక్ష్మి నారాయణ, ఏవిఎస్ ప్రకాశ్, ఏరియా హాస్పిటల్ ఏఐటియుసి ఇంచార్జీ దాసరి అనిల్ లు ఉన్నారు.

# ఎంపీడీవో అలీమ్ మృతదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించిన ఎమ్మెల్యే



**అగ్నిధార న్యూస్,( రామగుండం):** అంతర్గాం మండలంలో ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న అలీం బుధవారం నాడు గుండెపోటుతో మరణించగా విషయం తెలుసుకున్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజు ఠాకూర్ వారి పార్థివా దేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు

# హర్కర వేణుగోపాలరావును కలిసిన లవన్ కుమార్



**అగ్నిధార న్యూస్ ( రామగుండం):** రామగుండంకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సలహాదారులు హర్కర వేణుగోపాలరావును గూడూరు లవన్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి శాలవతో సన్మానించారు. ఈ సందర్భంగా హార్కర వేణుగోపాలరావు మాట్లాడుతూ... రామ గుండంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. మాట్లాడుతూ తన తండ్రి గూడూరు బుచ్చిరాజ అనారోగ్యంతో మృతి చెందారని తెలపడంతో ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆదుకుంటామని భరోసా నింపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# నేడు కరెంటు సరఫరాకు అంతరాయం రైతులు సహకరించాలి

**అగ్నిధార న్యూస్మహమ్మదాబాద్:** కులక్చర్ల మండలం లోని పుట్టపహాడ్ లో గల సబ్ స్టేషన్ నుండి నంచర్లగేట్ వరకు 33కేవి విద్యుత్తు లైన్ పనుల చేస్తున్నందున గండీడ్, మహమ్మదాబాద్ మండలాల్లో గురువారం ఉదయం11గం.ల నుండి మధ్యాహ్నం 3గంట వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏడి మద్దిలేటి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సింగిలే ఫేస్విద్యుత్తు సరఫరా ఉంటుదని రైతులు సహకరించాలని కోరారు.

# సింగరేణిలో మెడికల్ కార్డు పొందని రిటైర్డ్ ఉద్యోగులకు మరో చివరి అవకాశం

**అగ్నిధార న్యూస్. మందమర్రి మండలం జనవరి 29. :** మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియ సింగరేణి సంస్థ లో.. ఉద్యోగం చేసి రిటైర్ అయిన సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు, వైద్య సౌకర్యం కోసం ఇస్తున్న మెడికల్ కార్డు కంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్ మెంట్ మెడికల్ స్కీం, నాన్ . ఎగ్జిక్యూటివ్ దరఖాస్తు చేసుకోవడానికి మరొక అవకాశాన్ని, తేది: 31.03.2025, వరకు కల్పించారు.సింగరేణి కార్పొరేట్ వారు జారీచేసిన సర్క్యులర్ ప్రకారం ఇంతవరకు మెడికల్ కార్డు పొందని/రిటైర్ అయిన, అర్హత కలిగిన ఉద్యోగులు 60 వేల రూపాయల కంట్రిబ్యూషన్ తో ఈ పథకం లో చేరవచ్చు. మెడికల్ కార్డు పొందుటకు ఈ సదావకాశాన్ని తేది: 31.03.2025 లోపు ఉపయోగించుకోగలరని, ఈ స్కీములో సభ్యులుగా ఉన్నవారు లైవ్ సర్టిఫికెట్ సమర్పించుటకు ప్రస్తుతం ఉన్న పద్ధతులతో పాటు, ఈమెయిల్ ద్వారా.. కూడా అంగీకరించాలని నిర్ణయించారు. ఇప్పటివరకు ఏదైనా కారణాలవలన ధరకాస్తు చేసుకోని అర్హత గల మాజీ ఉద్యోగులకు సింగరేణి యాజమాన్యం మరొక చివరి అవకాశం కలిపించిందని, కావున మందమర్రి ఏరియ విశ్రాంత ఉద్యోగులు ఈ సదావకాశాన్ని తేది: 31.03.2025 లోపు ఉపయోగించుకోగలరని, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్ అని ఒక ప్రకటన లో తెలిపారు.

# మత సామరస్యానికి ప్రతీకగా ఉర్సు ఉత్సవాలు



### మాజీ ఎంపీపీ సి ఎల్ శ్రీనివాస్ యాదవ్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండల పరిధిలోని వేల్జాల్ గ్రామంలో 35వ ఉర్సు ఉత్సవాలు ముస్లిం మత పెద్దలు దర్గా ముతవల్లి,అబ్దుల్ నయుమ్ అధ్వర్యంలో ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు అబ్దుల్ కలీమ్,అబ్దుల్ రహీమ్‌లతో పాటు ఉర్సు ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తలకొండపల్లి మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్, మాజీ జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు ముజుబూర్ రెహమాన్ హాజరై ఈ సందర్భంగా అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు. ఈసందర్భంగా మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ,ఉర్సు ఉత్సవాల్లో మత సామరస్యానికి ప్రతీకగా పాల్గొని విజయ వంత%శీ% చేయాలని ఆయన కోరారు. అనంతరం దర్గా కమిటీ వారు శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో, వహీద్ అల్లీ,ఫవదుర్ రహమాన్, ఫరుఖీ,ఖాజాబునోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడు కుటుంబానికి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందజేత

### చారి ట్రబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలం లోని పంజుగుల గ్రామానికి చెందిన పెరుమాళ్ళ ఆంజనేయులు అనారోగ్యంతో మరణించడం జరిగింది. మృతుడు ఆంజనేయులు గురించి దారమోని గణేష్ ద్వారా తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో లింగమ్మ కుటుంబానికి హలియమ్మ మరియు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, ఉప్పల వెంకటేష్ సైన్యం బిఆర్ఎస్వి కల్వకుర్తిఅధ్యక్షుడు,తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్,ఇప్ప సాయిబాబా, సత్యం,కృష్ణయ్య పాలేపు రాజేష్ నాగరాజు గారు,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రవాణా శాఖ కార్యాలయంలో కంటి వైద్య శిబిరం




### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి.

**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, జనవరి -29:** జిల్లాలోని రవాణా శాఖ కార్యాలయంలో కంటి పరీక్ష వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి తెలిపారు. బుధవారం జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా జిల్లా వైద్యారోగశాఖ అధికారి ఆదేశాల మేరకు వైద్య అధికారులు జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయంలో కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. రవాణా శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమిటీ పరీక్ష శిబిరంలో వైద్య సిబ్బంది పాల్గొని వైద్య సేవలు అందించారు. ఈ శిబిరంలో 60 మందికి సాధారణ వైద్య పరీక్షలు, 51 మందికి కంటి పరీక్షలు నిర్వహించే 39 మంది దృష్టి దోషాలను గుర్తించి కంటి అద్దాలకు సిఫార్సు చేశారు, టెరిజీయం కు మరో ఇద్దరిని సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణ, ఆప్తాల్మిక్ అధికారులు అజయ్ కుమార్, సమ్మయ్య, నర్సింగ్ అధికారి షర్మిల, తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల వేలం

### ఎక్సైజ్ శాఖ ఇన్స్ పెక్టర్ ఎన్.నరేందర్.

**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, జనవరి -29:** ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్, పెద్దపెల్లి పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన ద్విచక్ర వాహనాలను జనవరి 31న ఉదయం 11 గంటలకు వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ శాఖ ఇన్స్ పెక్టర్ ఎన్.నరేందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రొహిబిషన్ చట్టం ప్రకారం సీజ్ చేసిన తొమ్మిది ద్విచక్ర వాహనాలను జనవరి 31న వేలం వేస్తున్నామని, ఈ వేలంలో పాల్గొనాలనుకునే ఆసక్తి గల వారు జనవరి 31న ఉదయం 9 నుంచి 10 గంటల వరకు ధరావత్ డబ్బున్న చెల్లించి రసీదు తీసుకోవాలని, ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం కార్యక్రమం ఉంటుందని, వాహనాల గురించి ఏదైనా సందేహం ఉంటే పెద్దపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నందు సంప్రదించవచ్చని ఎన్.నరేందర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బిల్డింగ్ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి::

### జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

**మెట్ పల్లి :** బిల్డింగ్ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అధికారులకు ఆదేశించారు. బుధవారంపట్టణంలోని మినీ స్టేడియాన్ని గ్రౌండ్ ని క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్,ఆర్డీవో శ్రీనివాస్ కలిసి పరిశీలిం చారు. ఈ సంధర్భంగా స్టేడియం ఆవరణలోని ఆగిపో యిన బిల్డింగ్ నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ దశలోనే ఆగిపోయిన బిల్డింగ్ లను సందర్శించి ఆగిపోయిన పనుల గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో బిల్డింగ్ లో ఉన్న చెత్త వ్యర్థాలను పిచ్చి మొక్కలను శుభ్రపరచాలని అధికారులకు ఆదేశించారు. అలాగే మున్సిపల్ కార్యాల యాన్ని సందర్శించి పలు రికార్డులను దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. ఆఫీస్కు వచ్చే ప్రజలకు ప్రజ పాలన సేవ కేంద్రంలో కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు వచ్చే దరఖాస్తులను నిరంతరం ప్రక్రియ కావున ఎప్పటికప్పుడు తీసుకోవాలని సూచించారు. అనంతరం మెట్ పెల్లి పట్టణంలోని పురపాలక సంఘంలోని డంపింగ్ యార్డ్ వైకుంఠధామంను కలెక్టర్ పరిశీలిం చారు. డంపింగ్ యార్డ్ లో తడి చెత్తను పొడి చెత్తను వేరువేరుగా సేకరించాలని సూచించారు.

# వ్యవసాయ యోగ్యం కానీ భూములను ఫ్రిజ్ చేయాలి

### అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం


**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** రైతు భరోసా సర్వే సందర్భంగా వనపర్తి జిల్లాలో గుర్తించిన వ్యవసాయేతర భూమిని ఆన్లైన్ లో నిక్షిప్తం చేసి ఫ్రీజ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం ఉదయం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి తహాశీల్దార్లు, మండల వ్యవసాయ అధికారులతో వెబ్ కాందరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం ద్వారా రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో జామచేసే ప్రక్రియ ప్రారంభమైందని, అర్హులైన ప్రతి రైతుకూ రైతు భరోసా అందేవిధంగా చూడాలన్నారు. రైతు భూమిలోని కొంత భాగం వ్యవసాయం చేస్తూ మరికొంత భాగం వ్యవసాయేతర భూమిగా మార్చిన వాటిని విడదీసి వ్యవసాయ



యోగ్యం ఉన్న భూమికి రైతు భరోసా పడాల్సి ఉంటుందన్నారు.

దీనికొరకు ఎంత భూమి వ్యవసాయేతర భూమి ఉందో దానిని మాత్రమే ఆన్లైన్ లో ఫ్రీజ్ చేయాల్సి ఉంటుందని వివరించారు. తహశీల్దార్లు, వ్యవసాయ అధికారులు కూర్చొని సమన్వయంతో ఫ్రీజింగ్ ప్రక్రియ సాయంత్రం లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా రేషన్ కార్డుల విషయంలో ఏదైతే కొత్త దరఖాస్తులు, ఫిర్యాదులు వచ్చాయో వాటిని క్షుణ్ణంగా పరిశీలించి రేషన్ కార్డుకు అర్హులైన జాబితాను సిద్ధం చేసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, తహసిల్దార్ మదన్ మోహన్, అందరూ తహశీల్దార్లు, మండల వ్యవసాయాధి .కారులు తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ నిధి బకాయిలను చెల్లించాలి







### అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ.

**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, జనవరి 29 :** స్త్రీ నిధి బకాయిలను పూర్తిగా చెల్లించి రుణాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ ఆధ్వర్యంలో మెప్మాలోని స్త్రీ నిధి లో అత్యల్ప ప్రగతి కలిగిన రిసోర్స్ పర్సన్ ను సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ మాట్లాడుతూ, మహిళా సమాఖ్యలలో దీర్ఘకాల ంగా బకాయిలు ఉన్న కమ్యూనిటీ ఆర్గనైజర్స్, రిసోర్స్ పర్సన్ లను సమీక్ష చేసి బకాయిలు పూర్తిగా కట్టించాలని అన్నారు. సమీక్షకు హాజరు కాని రిసోర్స్ పర్సెన్స్ పై చర్యలు తీసు కోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. రికవరీలలో అవక తవకలు జరిగితే క్రిమినల్ కేసులు పెట్టాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి ఒక్క సమాఖ్య, రిసోర్స్ పర్సన్ వారి బకా యిలను పూర్తిగా చెల్లించి స్త్రీ నిధి రుణాలు వినియోగించుకునేలా రుణ ప్రణాళికను తయారు చేసుకోవాలని అన్నారు. మహిళా శక్తిలో భాగంగా లోన్ బీమా ప్రమాద బీమాలలో నమోదైన క్లెయిమ్ లను తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. మహిళా శక్తిలో భాగంగా కొత్త యూనిట్ లను నెలకొల్పాలని అన్నారు. సంఘాలలో లేని సభ్యులను సంఘాలలో చేర్చి కొత్త సంఘాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఓ.పి సంపత్, డి.ఎం.సీ డి సతీష్ బాబు, శ్రీనిధి రీజనల్ మేనేజర్లు, రిసోర్స్ పర్సన్స్ , తదితరులు పాల్గొన్నారు

# పద్మశ్రీ అవార్డు గద్దర్‌కి ఎందుకు ఇవ్వాలి

**కోరుట్ల :** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్న మాటలు అక్షరాల నిజమని,పద్మశ్రీ అవార్డు గద్దర్ కు ఎందుకు ఇవ్వాలన్నా వ్యాఖ్యలపైరాద్ధాంతం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పెండెం గణేష్ ప్రశ్నించారు. బుధవారం పట్టణం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గద్దర్ తన పిల్లలను మాత్రం ఉన్నత చదువులు చదివించుకుని,తన పాటలతో అనేకమంది బడుగు, బలహీన వర్గాల పిల్లలని నక్షలిజం వైపు మళ్లించి ఎందరో తల్లులకు కడుపు కోత మిగిల్చిరన్నారు. స్వామియే శరణం అయ్యప్ప మా కొంప ముంచావురా.. అయ్యప్ప అన్నందుకు అవార్డు ఇవ్వాలా? పార్లమెంటుని పందుల దొడ్డి అని, అసెంబ్లీని బాతకాల క్లబ్ అని అవహేళన చేసినందుకా..ప్రజల ప్రాణమానాలను రక్షిం చే వందల మంది పోలీసులను చంపించి నందుకు అవార్డు ఇవ్వాలా?దేశం కోసం, ధర్మం కోసం పోరాడే దేశభక్తులను చంపించినందుకు గద్దర్ కు అవార్డు ఇవ్వాలా..ఆని రాష్ట్ర



ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. చివరకు గత కాంగ్రెస్ ప్రభుత్వంలోని మాజీ స్పీకర్ ని,కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను చంపించినందుకు ఇవ్వమం టున్నారా.. ఆనిఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని సూటిగా అడుగుతున్నమ న్నారు. పద్మశ్రీ అవార్డు గురించి విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యం నమ్మని వారు,ఓటు వేయని వారు,ప్రజా హక్కులను విస్మరించి పాటలతో రెచ్చగొట్టి ప్రజల జీవితాలను నాశనం చేసిన చరిత్ర గద్దర్ ది అన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజాస్వామ్య గణతంత్ర భారతం అలాంటి వ్యక్తికి మన దేశపు అత్యున్నత పురస్కారాలు ఎలా ఇస్తుందని,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గద్దర్నీ సత్కరించి, సన్మానించిపద్మశ్రీ అవార్డు కోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపారా తెలియజేయాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ పట్టణ ప్రధానకార్యదర్శి చెట్లపెల్లి సాగర్,జక్కుల ప్రవీణ్,గందె నవీన్,గుండేటి సంజీవ్,దమ్మ సంతోష్,రుద్ర ప్రశాంత్,కంతం ఉదయ్,మామిడిపెల్లి విజయ్,వాసం సతీష్,గుండేటి సాయికుమార్, వాసాల నవీన్,రుద్ర విగ్నేష్,వెగ్యరపు అభిషేక్, జిల్ల ఉదయ్,మిట్టపెల్లి రవి,నల్ల ప్రణయ్ ,తదితరులు పాల్గొన్నారు

# చేనేత అభయ హస్తము పథకంను ప్రణాళికబద్ధంగా అమలు చేయాలి

:సెస్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు


సెస్.. చేనేత జౌళి అధికారులతో సమీక్ష సమావేశం..!

హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**రాజన్న సిరిసిల్ల :** చేనేత అభయ హస్తము పథకంను ప్రణాళికబద్దంగా అమలు చేయాలని వ్యవసాయ సహకార మరియు చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. సెస్, చేనేత శాఖ అధికారులతో బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంత్రి అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సహకార విద్యుత్ సరఫరా సంఘం లిమిటెడ్, సిరిసిల్ల సెస్, నిరంతరాయంగా విద్యుత్ సరఫరాను రైతులకు, పవర్ లూమ్ పరిశ్రమకు అందించాలని సెస్ అధికారులను మంత్రి ఆదేశించారు. అదనంగా ట్రాన్స్ ఫార్మర్లను అందుబాటులో ఉంచుకొని, సమస్య వచ్చిన వెంటనే మార్చి విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకోవాలన్నారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా విద్యుత్ రెగ్యులేటరి కమిషన్ నియమాల ప్రకారం సంస్థను నడిపించాలన్నారు. సంస్థ సిబ్బంది ప్రజాప్రతినిధులను కలుపుకొని వారి సూచనల మేరకు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలన్నారు.

చేనేత జౌళి శాఖ:

చేనేత అభయ హస్తము పథకంను ప్రణాళికబద్దంగా అమలు చేయాలన్నారు. ఈ పథకమును త్వరితగతిన అమలు చేయుటకు నేత కార్మికులకు అవగాహన కార్యక్రమములు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని మరమగ్గాల



యూనిట్లకు 25 హెపి వరకు 50% విద్యుత్ సబ్సిడీ అమలు చేయాలని,యారన్ డిపో ద్వారా ఆసాములకు మాత్రమే నూలు పంపిణీ చేయాలని ఆదేశించినారు. ఆసాములకు నూలుకు అవసరమగు పెట్టుబడిని బ్యాంకుల ద్వారా అందజేయుటకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. తద్వారా ఆసాములు ఇతరుల మీద ఆధారపడకుండా స్వయంగా నూలు కొనుగోలు చేయడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. యారన్ డిపో లో నూలు స్టాకులను పెంచి నూలు కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. జి ఓ ఎం ఎస్. జెనీ. 18.03.2024 ప్రకారము ఏ ఏ శాఖలు ఇప్పటిదాకా తమకు కావాల్సిన వస్త్ర ఇండెట్లు టెస్కోకు సమర్పించడం లేదో ఆయా శాఖలు మీద చర్యలు తీసుకొనుటకు,చేనేత సహకార సంఘాలకు మరియు పవర్ లూమ్ సంఘాలకు టెస్కో ద్వారా చెల్లించవలసిన బకాయిలు వెంటనే చెల్లించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సిరిసిల్ల సెస్ మరియు చేనేత అంశాలపైన మంత్రికి కేకే మహేందర్ రెడ్డి వినతి పత్రం అందించారు. సమావేశాలలో చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ , వ్యవసాయశాఖ సెక్రటరీ రఘునందన్ రావు , సహకారశాఖ డైరెక్టర్ ఉదయ్ కుమార్ , హార్టికల్చర్ డైరెక్టర్ యాస్మిన్ బాషా, సెస్ అధికరాలు,ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బిజినెస్

### లాభాల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం లాభాల్లో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాలు ఉన్నప్పటికీ.. ప్రధాన షేర్లలో కొనుగోళ్లకు మదుపర్లు ఆసక్తి చూపడంతో సూచీలు రాణిస్తున్నాయి. మార్కెట్ ప్రారంభంలోనే సెన్సెక్స్ 280 పాయింట్లు లాభంతో నిఫ్టీ 23 వేల ఎగువన ప్రారంభమయ్యాయి. ముఖ్యంగా ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టనున్న బడ్జెట్ కోసం మదుపర్లు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఉదయం 9 :30 గంటల సమయంలో సెన్సెక్స్ 274 పాయింట్ల లాభంతో 76,068 వద్ద.. నిఫ్టీ 58 పాయింట్లు పెరిగి 23,015 వద్ద ఉన్నాయి. సెన్సెక్స్ 30 సూచీలో ఇన్ఫోసిస్, జమాటో, టెక్ మహీంద్రా, టీసీఎస్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎల్అండ్‌టీ, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి. ఎన్టీపీసీ, మారుతీ సుజుకీ, ఏషియన్ పెయింట్స్, టైటాన్, హెచ్‌యూఎల్ షేర్లు నష్టాల్లో ట్రేడింగ్ మొదలుపెట్టాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 77.31 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. బంగారం ఔన్సు 2,770.60 డాలర్ల వద్ద కదలాడుతోంది. డీప్‌సీక్ భయాలతో సోమవారం భారీగా పతనమైన అమెరికన్ మార్కెట్లు మంగళవారం కాస్త కోలుకున్నాయి. నాస్‌డాక్, ఎస్అండ్‌పీ 500, డౌజోన్స్ లాభాల్లో ముగిశాయి. ఆసియా-పసిఫిక్ ప్రధాన సూచీలు నేడు మిశ్రమంగా ట్రేడవుతున్నాయి. విదేశీ సంస్థాగత మదుపర్లు లాస్ట్ ట్రేడింగ్ సెషన్‌లో నికరంగా రూ.4,921 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించగా.. దేశీయ సంస్థాగత మదుపర్లు నికరంగా రూ.6,814 కోట్ల షేర్లను కొనుగోలు చేశారు.

### ఐదేళ్లలో రెట్టింపైన క్రెడిట్ కార్డులు




గడిచిన ఐదేళ్లలో క్రెడిట్ కార్డుల జారీ రెట్టింపు అయ్యిందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెల్లడించింది. డిసెంబర్ 2019లో 5 కోట్లుగా ఉన్న క్రెడిట్ కార్డులు ప్రస్తుతం 10.80 కోట్లకు చేరుకున్నాయని తెలిపింది. ఇదే సమయంలో డెబిట్ కార్డుల జారీలో మాత్రం పెద్దగా పెరుగుదల లేకపోవడం విశేషం. 2019 డిసెంబర్ నాటికి 80.53 కోట్లుగా ఉన్న డెబిట్ కార్డులు.. ప్రస్తుతం 99.08 కోట్లకు చేరాయి. ఆర్‌బిఐ రిపోర్ట్ ప్రకారం.. 2024లో 447.23 కోట్ల కార్డు చెల్లింపుల లావాదేవీలు జరిగాయి. కార్డు చెల్లింపుల్లో డెబిట్ కార్డులతో పోల్చితే క్రెడిట్ కార్డుల చెల్లింపులే 15 శాతం అదనంగా ఉండటం విశేషం. 2024 డిసెంబర్ ముగింపు నాటికి ప్రభుత్వ రంగ బ్యాంకులు 2.57 కోట్ల క్రెడిట్ కార్డులను జారీ చేశాయి. ఐదేళ్ల క్రితం నాటి 1.22 కోట్ల కార్డులతో పోల్చితే 110 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. ప్రయివేటు రంగ బ్యాంకులు 7.66 కోట్ల క్రెడిట్ కార్డులతో 71 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉన్నాయి. అధిక ఫీజుల వల్ల విదేశీ బ్యాంకుల కార్డుల జారీ 65.79 లక్షల నుంచి 45.94 లక్షలకు పడిపోవడం ద్వారా వాటి మార్కెట్ వాటా కూడా 11.9 శాతం నుంచి 4.3 శాతానికి పరిమితమయ్యాయి.

# రియల్ ఎస్టేట్ రంగానికి బూస్టర్ డోస్ వస్తుందా?



రియల్ ఎస్టేట్ రంగం వృద్ధిని పెంచేందుకు ప్రభుత్వం ఆదాయపు పన్ను చట్టంలో కూడా సడలింపు ఇవ్వాలని క్రెస్ట్ వెంచర్స్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ జైష్ చోరారియా అన్నారు. గృహ రుణ వడ్డీపై రూ.2 లక్షల పన్ను మినహాయింపు పరిమితి ఏళ్ల తరబడి మారలేదు. అయితే మార్కెట్‌లో వడ్డీ రేట్లు, ఇళ్ల ధరలు రెండూ పెరిగాయి. మధ్యతరగతి వర్గాల సొంతింటి కలను నెరవేర్చుకోవడం ఇప్పుడు అసాధ్యంగా మారింది. ఢిల్లీ-చీజ= నుండి లక్నో, భోపాల్ వంటి నగరాల వరకు, చిన్న 2దీఎఖ అపార్ట్‌మెంట్ ధర ఇప్పుడు రూ. 50 లక్షలు దాటింది. ప్రస్తుతం మార్కెట్ దృష్టి విలాసవంతమైన అపార్ట్‌మెంట్‌లపై ఉంది. అటువంటి పరిస్థితిలో సరసమైన గృహాలు ఇప్పుడు దేశానికి అవసరంగా మారాయి. అటువంటి పరిస్థితిలో ప్రభుత్వం బడ్జెట్‌లో దీని కోసం ఏదైనా కేటాయింపులు చేయబోతోందా? ప్రభుత్వం నుండి రియల్ ఎస్టేట్ రంగం ఎలాంటి అంచనాలను కలిగి ఉంది? ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న దేశ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. గత ఏడాది జూలైలో ప్రభుత్వం దేశం పూర్తి బడ్జెట్‌ను సమర్పించినప్పుడు మధ్యతరగతి వారికి ఇళ్ళు కొనుగోలు చేయడం సులభతరం చేయడం గురించి మాట్లాడారు. ఈసారి బడ్జెట్‌లో ప్రభుత్వం దీనిపై పకడ్బందీగా పని చేయవచ్చు. రియల్ ఎస్టేట్ రంగానికి పరిశ్రమ హోదా ఇవ్వాలనే అతిపెద్ద డిమాండ్‌పై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టవచ్చు. దేశంలో గత కొన్ని సంవత్సరాలుగా భూమి, నిర్మాణ సామగ్రి ధర వేగంగా పెరిగింది. దీని ప్రభావంతో ఇళ్ల ధరలు పెరగడంతోపాటు కొనుగోలుదారులు తగ్గుముఖం పట్టారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం గృహ కొనుగోలును అందుబాటులోకి తీసుకురావడంపై దృష్టి సారించాలని రియల్ ఎస్టేట్ రంగం కోరుతోంది. ఇది మాత్రమే కాదు, వన్ గ్రూప్ డైరెక్టర్ ఉదిత్ జైన్ మాట్లాడుతూ, గృహ కొనుగోలుదారుల కోసం క్రెడిట్ లింక్డ్ సబ్సిడీ పథకాన్ని తీసుకురావడాన్ని ప్రభుత్వం పరిగణించాలని, తద్వారా ప్రజలు సులభంగా చౌక ధరలకు ఇళ్లను కొనుగోలు చేయవచ్చు. రియల్ ఎస్టేట్ రంగం వృద్ధిని పెంచేందుకు ప్రభుత్వం ఆదాయపు పన్ను చట్టంలో కూడా సడలింపు ఇవ్వాలని క్రెస్ట్ వెంచర్స్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ జైష్ చోరారియా అన్నారు. గృహ రుణ వడ్డీపై రూ.2 లక్షల పన్ను మినహాయింపు పరిమితి ఏళ్ల తరబడి మారలేదు. అయితే మార్కెట్‌లో వడ్డీ రేట్లు, ఇళ్ల ధరలు రెండూ పెరిగాయి. దీంతో దేశంలో డిమాండ్ తగ్గుతోంది. ప్రభుత్వం ఈ పరిమితిని రూ.5 లక్షలకు పెంచవచ్చు. రియల్ ఎస్టేట్ కంపెనీ అసోటెక్ గ్రూప్ చైర్మన్ సంజీవ్ శ్రీవాస్తవ మాట్లాడుతూ.. దేశంలో సరసమైన గృహాల అవసరం చాలా ఉందని అభిప్రాయపడ్డారు. గత కొన్నేళ్లుగా ఈ విభాగంలో ఇళ్ల సంఖ్య వేగంగా తగ్గింది. దీని కారణంగా తక్కువ ఆదాయ సమూహం ఇళ్లు కొనుగోలు చేయడం లేదా రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు పెట్టడం నుండి వైదొలిగింది. అటువంటి పరిస్థితిలో ప్రభుత్వం క్రెడిట్ లింక్డ్ సబ్సిడీ పథకాన్ని ప్రవేశపెట్టవచ్చు.

# ఆదాయపు పన్ను నకిలీ నోటీసు వచ్చిందా?




నకిలీ పన్ను నోటీసులు పంపి ప్రజలను మోసగించిన అనేక ఉదంతాలు ఇటీవల వెలుగులోకి వచ్చాయి. స్క్రూటినీ సర్వే ట్యాక్స్ డిమాండ్ పేరుతో పన్ను నోటీసులు పంపి ప్రజలను లక్షల రూపాయలు మోసం చేస్తున్నారు. తప్పుడు ఐటీఆర్ దాఖలు చేసినందుకు ఆదాయపు పన్ను శాఖ ప్రజలకు ఆదాయపు పన్ను. ఆదాయపు పన్ను శాఖ నోటీసు పేరుతో చాలా మంది భయపడతారు. చాలా మంది మోసగాళ్ళు దానిని సద్వినియోగం చేసుకుంటారు. నకిలీ ఆదాయపు పన్ను నోటీసుల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్న ఇలాంటి ఉదంతాలు ఇటీవలి కాలంలో వెలుగులోకి వస్తున్నాయి. అటువంటి పరిస్థితిలో ఆదాయపు పన్ను నోటీసు అంటే ఏమిటి? అసలు, నకిలీ మధ్య తేడా ఏమిటి? పూర్తి వివరాలు తెలుసుకుందాం. నకిలీ పన్ను నోటీసులు పంపి ప్రజలను మోసగించిన అనేక ఉదంతాలు ఇటీవల వెలుగులోకి వచ్చాయి. స్క్రూటినీ సర్వే ట్యాక్స్ డిమాండ్ పేరుతో పన్ను నోటీసులు పంపి ప్రజలను లక్షల రూపాయలు మోసం చేస్తున్నారు. తప్పుడు ఐటీఆర్ దాఖలు చేసినందుకు ఆదాయపు పన్ను శాఖ ప్రజలకు ఆదాయపు పన్ను నోటీసులు జారీ చేస్తుంది. అయితే పన్ను నోటీసుల పేరుతో మోసాలు కూడా జరుగుతున్నాయని గుర్తుంచుకోవాలి. ఈ రోజుల్లో చాలా మంది స్కామర్లు ప్రజలకు నకిలీ ఆదాయపు పన్ను నోటీసు మెయిల్స్ పంపి, లింక్‌పై క్లిక్ చేసి పెనాల్టీ చెల్లించమని అడుగుతారు. దీని కోసం ఒక లింక్‌ను కూడా పంపుతారు. దీంతో ప్రజలు భయాందోళనలకు గురవుతారు. లింక్‌పై క్లిక్ చేసి జరిమానా మొత్తాన్ని డిపాజిట్ చేస్తారు. ఈ వ్యక్తులు మోసానికి గురవుతారు. అటువంటి పరిస్థితిలో మీకు వచ్చిన ఆదాయపు పన్ను నోటీసు సరైనదా కాదా అనేది తెలుసుకోవడం చాలా ముఖ్యం. పెరుగుతున్న మోసాల దృష్ట్యా, ఆదాయపు పన్ను శాఖ దీనికి సంబంధించి కొన్ని మార్గదర్శకాలను ప్రకటించింది. అక్టోబర్ 1, 2024 నుండి ఆదాయపు పన్ను శాఖ జారీ చేసే ఏదైనా నోటీసులో ఱ×చీ నంబర్ ఉంటుంది. ఇది ఖచ్చితమైన సంఖ్య. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ ఆగస్టు 14, 2019న ఒక సర్క్యులర్‌ను జారీ చేసింది. ఆదాయపు పన్ను శాఖ పనితీరులో పారదర్శకత తీసుకురావడానికి, డిఐఎన్ నంబర్‌ను నమోదు చేయాలని డిపార్ట్‌మెంట్ నిర్ణయించింది. మీరు ఇన్‌కమ్ ట్యాక్స్ పోర్టల్‌లో నోటీసును క్రాస్ వెరిఫై చేసి అది సరైనదేనా కాదా అని తనిఖీ చేయవచ్చు.దీని కోసం మీరు అధికారిక వెబ్‌సైట్‌ను క్లిక్ చేయడం ద్వారా తనిఖీ చేయవచ్చు. ఆదాయపు పన్ను శాఖ జారీ చేసిన నోటీసులు సెక్షన్ 131, 133 కిందకు వస్తాయని గమనించండి. అటువంటి సందర్భంలో ఈ నోటీసుపై చెల్లింపు లింక్ ఉండదు. ఇది ఐటి డిపార్ట్‌మెంట్ డొమైన్ నుండి కూడా పంపబడుతుంది. అటువంటి సందర్భంలో నోటీసు మెయిల్‌ను స్వీకరించిన తర్వాత మీరు ఈ విషయాలను క్రాస్ వెరిఫై చేయవచ్చు.

## స్పోర్ట్స్

## ఐసీసీ ర్యాంకింగ్స్‌లో రెండో స్థానానికి తిలక్ వర్మ..

# తొలిసారిగా టాప్-5కి వరుణ్ చక్రవర్తి







ఇంగ్లాండ్‌తో రాజ్‌కోట్ వేదికగా జరిగిన మూడో టీ20లో ఐదు వికెట్ల పడగొట్టిన భారత జట్టు లెగ్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఐసీసీ టీ20 ఇంటర్నేషనల్ ర్యాకింగ్స్‌లో టాప్-5కి చేరుకున్నాడు. ఏకంగా 25 స్థానాలు ఎగబాకి తొలిసారిగా ఐదో ప్లేస్‌కి చేరుకున్నాడు. అదే సమయంలో భారత స్టార్ బ్యాటర్ తిలక్ వర్మ రెండో స్థానానికి చేరుకున్నాడు. ఇంగ్లండ్ ఓపెనర్ ఫిల్ సాల్ట్‌ని అధిగమించాడు. టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు.

**ఆ ఘనత సాధించిన మూడో భారత బౌలర్..**

ఇంగ్లాండ్‌తో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో వరుణ్ చక్రవర్తి బంతితో అద్భుత ప్రదర్శన చేశాడు. అంతర్జాతీయ టీ20 కెరీర్‌లో రెండోసారి ఒక మ్యాచ్‌లో ఐదు వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా ఘనత సాధించాడు. దాంతో టీ20ల్లో భారత్ తరఫున ఒకటి కంటే ఎక్కువసార్లు ఐదు లేదంటే అంతకన్నా ఎక్కువ వికెట్లు తీసిన మూడో బౌలర్‌గా నిలిచాడు. ఇంతకు ముందు భువనేశ్వర్ కుమార్, కుల్దీప్ యాదవ్ ఈ ఘనత సాధించారు. 2018లో దక్షిణాఫ్రికా, 2022లో ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన టీ20ల్లో భువనేశ్వర్ ఐదు వికెట్లు తీశాడు. 2018లో ఇంగ్లాండ్, 2023లో దక్షిణాఫ్రికాపై కుల్దీప్ యాదవ్ వికెట్లు పడగొట్టాడు. వరుణ్ గతేడాది దక్షిణాఫ్రికాలో 17 పరుగులు ఇచ్చి ఐదు వికెట్ల కూల్చాడు.

**అగ్రస్థానానికి ఆదిల్ రషీద్**

ఇంగ్లాండ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ భారత్‌తో జరుగుతున్న సిరీస్‌లో బంతితో రాణించాడు. దాంతో ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో మరోసారి అగ్రస్థానానికి చేరుకున్నాడు. రషీద్ 2023లోనూ అగ్రస్థానానికి చేరుకోగా.. తాజాగా వెస్టిండిస్ బౌలర్ అకిల్ హుస్సేన్‌ని అధిగమించి అగ్రస్థానానికి చేరాడు. 718 రేటింగ్ పాయింట్ల రషీద్ ఖాతాలో ఉన్నాయి. అకిల్ హుస్సేన్ రెండో స్థానంలో ఉండగా.. శ్రీలంక ఆటగాడు వనిందు హసరంగ మూడో స్థానంలో ఉన్నాడు. టీమిండియా యువ బ్యాటర్ తిలక్ వర్మ ఫుల్ ఫామ్‌లో ఉన్నాడు. ఇప్పటి వరకు ఇంగ్లాండ్‌తో ఆడిన మూడు మ్యాచుల్లో 108 పరుగులు చేశాడు. ఇందులో ఓ హాఫ్ సెంచరీ ఉన్నది. దాంతో కెరియర్‌లో తొలిసారిగా ఐసీసీ ర్యాకింగ్స్‌లో రెండో స్థానానికి చేరుకున్నాడు. 832 పాయింట్లతో బ్యాటర్స్ ర్యాకింగ్‌లో రెండో స్థానానికి చేరాడు. ఇక ఆస్ట్రేలియా ఆటగాడు ట్రావిస్ హెడ్ 855 పాయింట్లతో నెంబర్ వన్‌గా కొనసాగుతున్నాడు.

**ఆల్ రౌండర్లలో పాండ్యా హవా..**

ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో హార్దిక్ పాండ్యా జోరు కొనసాగుతున్నది. ప్రస్తుతం పాండ్యా నెంబర్ వన్‌గా కొనసాగుతున్నాడు. 255 పాయింట్లతో అగ్రస్థానాన్ని ఆక్రమించాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో ఇప్పటి వరకు 50 పరుగులు చేయడంతో పాటు ఐదు వికెట్లు తీశాడు. అదే సమయంలో అక్షర్ పటేల్ టాప్-12లో కొనసాగుతున్నాడు. ఇప్పటి వరకు 17 పరుగులు చేసి ఐదు వికెట్లు తీశాడు.

## టెస్టుల్లో స్టీవ్ స్మిత్ 10,000 పరుగులు..

## 15వ బ్యాటర్‌గా రికార్డు




గాలే: అంతర్జాతీయ టెస్టు క్రికెట్‌లో ఆస్ట్రేలియా బ్యాటర్ స్టీవ్ స్మిత్ చరిత్ర సృష్టించాడు. టెస్టుల్లో పది వేల పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఆ ఘనతను అందుకున్న 15వ బ్యాటర్ అయ్యాడు. దీంతో ఎలైట్ క్రికెటర్ల జాబితాలో చేరాడతను. ఇండియాతో ఇటీవల జరిగిన టెస్టు సిరీస్ సమయంలో.. స్మిత్ పది వేల పరుగుల మైలురాయికి ఒక్క పరుగు దూరంలో నిలిచాడు. అయితే ఇవాళ శ్రీలంకతో ప్రారంభమైన టెస్టులో ఆ మైలురాయి దాటేశాడు. టెస్టుల్లో పది వేల రన్స్ చేసిన బ్యాటర్లలో 15వ ప్లేయర్‌గా నిలిచాడతను. ఆస్ట్రేలియా తరపున నాలుగవ బ్యాటర్ అయ్యాడు. గతంలో పది వేల రన్స్ చేసిన ఆసీస్ బ్యాటర్లలో రికీ పాంటింగ్(13,378), అలన్ బోర్డర్(11,174), స్టీవ్ వా(10,927) ఉన్నారు. టెస్టుల్లో లీడింగ్ రన్ స్కోరర్‌గా మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ ఉన్నాడు. అతను 15,921 రన్స్ చేశాడు. లంకతో జరుగుతున్న గాలే టెస్టులో.. తాజా సమాచారం ప్రకారం .. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 60 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 261 రన్స్ చేసింది. ఖవాజా 119, స్టీవ్ స్మిత్ 64 రన్స్‌తో క్రీజ్‌లో ఉన్నారు.

## రైల్వేస్‌తో రంజీ మ్యాచ్‌కు వేగంగా సన్నద్ధమవుతున్న విరాట్ కోహ్లీ



భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ దాదాపు 12 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ రంజీ మ్యాచ్ ఆడబోతున్నాడు. ఈ నెల 30న ఢిల్లీ రైల్వేస్ జట్ల మధ్య ప్రారంభం కానున్న రంజీ మ్యాచ్‌లో.. కోహ్లీ ఢిల్లీ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఈ నేపథ్యంలో రైల్వేస్‌తో రంజీ మ్యాచ్ కోసం వేగంగా సన్నద్ధమవుతున్నాడు. మంగళవారమే అరుణ్ జైట్లీ స్టేడియంలో నెట్ ప్రాక్టీస్ కూడా మొదలుపెట్టాడు. బుధవారం కూడా ఉదయాన్నే స్టేడియానికి చేరుకుని ప్రాక్టీస్ చేస్తూ కనిపించాడు. బ్యాటింగ్, ఫీల్డింగ్ విభాగాల్లో ప్రాక్టీస్ చేస్తూ ఉత్సాహంగా కనిపించాడు. కోహ్లీ తీరు చూస్తుంటే చాన్నాళ్ల తర్వాత ఆడబోతున్న రంజీ మ్యాచ్ కోసం ఉవ్విళ్లూరుతున్నట్లు కనబడుతోంది. కోహ్లీ రంజీ మ్యాచ్ ఆడేందుకు సిద్ధం కావడంతో ఢిల్లీ టీమ్ మేనేజ్‌మెంట్ అతనికి కెప్టెన్సీ ఆఫర్ చేసింది. కానీ కోహ్లీ ఆ ఆఫర్‌ను తిరస్కరించాడు. యువ కెప్టెన్ ఆయుష్ బదోనీ కెప్టెన్సీలో ఆడేందుకే మొగ్గు చూపాడు. కాగా రంజీ ట్రోఫీ గ్రూప్-1లో ఢిల్లీ.. ఒక గెలుపు, రెండు ఓటములు, మూడు డ్రాలతో ఆరో స్థానంలో ఉన్నది. సౌరాష్ట్రతో జరిగిన గత మ్యాచ్‌లో ఢిల్లీ 10 వికెట్ల తేడాతో ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. ఇండియన్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా సౌరాష్ట్ర తరపున 12 వికెట్లు తీసి ఢిల్లీని దెబ్బకొట్టాడు. జడేజా తొలి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు, రెండో ఇన్నింగ్స్‌లో 7 వికెట్లు పడగొట్టాడు. కాగా 36 ఏళ్ల విరాట్ కోహ్లీ 2012 ఉత్తరప్రదేశ్‌లో తన ఆఖరి రంజీ మ్యాచ్ ఆడాడు. ఇప్పుడు మళ్లీ ఆడబోతున్నాడు.



## విల్లు ఎక్కుపెడుతూ.. డప్పు వాయించిన పవన్ కల్యాణ్

టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ కాంపౌండ్ నుంచి సినిమా వస్తుందంటే అంచనాలు ఏ స్థాయిలో ఉంటాయో తెలిసిందే. ఈ స్టార్ హీరో టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం హరిహరవీరమల్లు జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ రెండు పార్టులుగా వస్తుంది. హరిహరవీరమల్లు పార్ట్ 1 మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మ్యూజిక్ ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ ఫస్ట్ సింగిల్ వినాలి.. వీరమల్లు మాట వినాలి ఫుల్ లిరికల్ వీడియో సాంగ్ లాంచ్ చేయగా మంచి స్పందన వస్తోంది. ముందుగా చెప్పిన ప్రకారం మేకర్స్ పవన్ కల్యాణ్ పాడిన ఈ పాటకు సంబంధించిన బీటీఎస్ వీడియోను షేర్ చేశారు. పవన్ కల్యాణ్ స్టూడియోలో వీరమల్లుగా విల్లు ఎక్కుపెడుతూ.. మరోవైపు డప్పు వాయిస్తూ ఏం గుల్పామ్ ఏం గురాయించి చూస్తున్నవ్ భయపెట్టనీకా..? ఓహో చాలా మందిని చూసినాంలే బిడ్డా. హే మునిమాణిక్యం చూసినవా.. గురాయించి చూస్తుండు బేటా.. మన లెక్క తెల్వదు.. వినాలి.. వీరమల్లు మాట చెబితే వినాలి.. అంటూ తెలంగాణ యాసలో పాడుతున్న పాట సినిమాకే హైలెట్‌గా నిలుస్తుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. హరిహరవీరమల్లులో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో బాలీవుడ్ యాక్టర్, దర్శక నిర్మాత అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీని ఏఎం రత్నం సమర్పణలో మేఘ సూర్య ప్రొడక్షన్ బ్యానర్‌పై ఏ దయాకర్‌రావు నిర్మిస్తున్నారు.



## వయస్సు అనేది అసలు సమస్యే కాదు

### ఏజ్ గ్యాప్‌పై ప్రగ్యా జైస్వాల్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్

మిర్చి లాంటి కుర్రాడు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది జబల్ పూర్ సుందరి ప్రగ్యా జైస్వాల్ . ఆ తర్వాత వరుణ్ తేజ్‌తో నటించిన కంచె సినిమాతో నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది. నందమూరి బాలకృష్ణ టైటిల్ రోల్‌లో నటించిన లెజెండ్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఇటీవలే మరోసారి బాలకృష్ణతో కలిసి డాకుమహారాజ్‌లో మెరిసింది ప్రగ్యా జైస్వాల్. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ చిత్రం మంచి టాక్ తెచ్చుకుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో సీనియర్ హీరో బాలకృష్ణతో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేయడం, నటీనటుల మధ్య ఏజ్ గ్యాప్ గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది ప్రగ్యా జైస్వాల్. ఆయన ఒక లెజెండ్, బాలకృష్ణ పేరు చెప్పగానే నాకు పాజిటివిటీ అనే పదం గుర్తొస్తుంది. ఆయన దగ్గర నుంచి నేర్చుకోవాల్సిన విషయాలు చాలా ఉన్నాయి. బాలకృష్ణ అందరినీ ఒకేలా గౌరవిస్తారు.. చాలా మంచి మనిషి. పాత్రకు తగ్గట్టుగా యాక్టర్లను సెలెక్ట్ చేస్తారు తప్ప వారి వయస్సును చూసి సినిమా అవకాశాలివ్వరంది. నా పాత్రకు వందశాతం న్యాయం చేశానా..? లేదా అనేదే ఆలోచిస్తాను. నా దృష్టిలో వయస్సు అనేది అసలు సమస్యే కాదు. అఖండలో మా ఇద్దరినీ స్క్రీన్‌పై చూసి షాకయ్యానంటూ చెప్పుకొచ్చింది. డాకు మహారాజ్ థియేటర్లలో విడుదలైనప్పటి నుంచి అంతా నన్ను డాకు మహారాణి అని పిలుస్తున్నారు. ఆ పాత్రకు ప్రేక్షకులు అంతలా కనెక్ట్ అయ్యారు. ఒక నటిగా ఇది నాకెంతో సంతృప్తినిచ్చే విషయమంది ప్రగ్యా జైస్వాల్. ఈ భామ బాలకృష్ణతో మరోసారి అఖండ 2 సినిమాలో కూడా నటిస్తోంది.

## నేను తెలంగాణ వాడినే..

### హాలీవుడ్ సింగర్ వ్యాఖ్యలపై స్పందించిన విజయ్ దేవరకొండ

ప్రపంచ ప్రఖ్యాత మ్యూజిక్ బ్యాండ్ 'కోల్డ్ ప్లే' ఇండియా టూర్ సక్సెస్‌ఫుల్‌గా పూర్తి అయిన విషయం తెలిసిందే. ఇండియాలోని అగ్ర నగరాలైన ముంబైతో పాటు అహ్మదాబాద్‌లో ఈ కన్సర్ట్ జరుగగా.. సూపర్ రెస్పాన్స్ రావడంతో పాటు ఈ వేడుకకు సింగర్ శ్రేయ ఘోషల్‌తో పాటు పలువురు బాలీవుడ్ సెలబ్రిటీలు హాజరై సందడి చేశారు. ఇదిలావుంటే అహ్మదాబాద్‌లో జరిగిన కన్సర్ట్‌లో తాను తెలంగాణ వాడి నేనని క్రిస్ ప్రకటించిన విషయం తెలిసిందే. తన ఈవెంట్‌లలో తాను ఎక్కడికి వెళితే అక్కడ ఆ ప్రాంతంకి చెందిన వాడినని క్రిస్ చెబుతుంటాడు. ఇండియా కన్సర్ట్‌లో కూడా తాను తెలంగాణ వాడినని.. తమ బ్యాండ్‌కు చెందిన సభ్యులంతా భారత్‌కు చెందినవారేనని చెప్పుకోచ్చాడు. అయితే క్రిస్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నువ్వు మా తెలంగాణ ముద్దు బిడ్డవి అంటూ సోషల్ మీడియాలో కామెంట్లు పెడుతున్నారు. తాజాగా ఈ విషయంపై నటుడు విజయ్ దేవరకొండ కూడా స్పందించారు. ఇన్‌స్టా వేదికగా రాసుకోస్తూ.. వెల్‌కమ్ క్రిస్ మార్టిన్. జై బోలో తెలంగాణ సినిమాలోని పొడుస్తున్న పొద్దు మీద సాంగ్‌తో పాటు, కోల్డ్ ప్లే మీద ఎవరైనా మ్యాషప్ చేస్తే బాగుంటుంది అని విజయ్ రాసుకోచ్చారు. దీంతో ప్రస్తుతం ఈ కామెంట్ వైరల్‌గా మారింది.





## శివ కార్తికేయన్ 'పరాశక్తి' టైటిల్ టీజర్ రిలీజ్

అమరన్‌తో బ్లాక్ బస్టర్ అందుకున్న తమిళ నటుడు శివ కార్తికేయన్ మరో కొత్త చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఆకాశం నీ హద్దురా లాంటి సూపర్ హిట్ అందుకున్న తెలుగు దర్శకురాలు సుధా కొంగర తన తదుపరి చిత్రం శివ కార్తికేయన్‌తో చేస్తున్న విషయం తెలిసిందే. రెడ్ జెయింట్, డాన్ పిక్చర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో జయం రవి విలన్‌గా నటిస్తుండగా.. శ్రీలీల, అథర్వ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ తాజాగా టైటిల్ అనౌన్స్‌మెంట్ టీజర్‌ను వదిలారు. ఈ సినిమాకు దివంగత నటుడు శివాజీ గణేషన్ నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం పరాశక్తి అనే టైటిల్‌ను పెట్టినట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇక టీజర్ చూస్తే.. 1960, 70ల కాలేజీ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. శివకార్తికేయన్ ఇందులో స్టూడెంట్ లీడర్‌గా కనిపించబోతున్నాడు. సైన్యమై కదలిరా.. పెను సైన్యమై కదలిరా అంటూ శివ కార్తికేయన్ టీజర్‌లో చెప్పిన డైలాగ్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఈ సినిమాకు జీవీ ప్రకాశ్ సంగీతం అందిస్తున్నాడు.

## తండేల్‌కు సాయి పల్లవి మ్యాజిక్ వర్కవుట్ అవుతుందా?



సాయి పల్లవి కుర్రకారులో ఈ పేరుకు ఉన్న క్రేజ్, పాపులారిటీ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కిన 'ఫిదా' చిత్రంతో నాయికగా పరిచయమైన ఈ అందాల తార తొలిచిత్రంతోనే యువ ప్రేక్షకులను ఆకట్టుకుంది. భానుమతి ఒక్కటే పీస్, హైబ్రీడ్ పిల్ల అంటూ తొలిచిత్రంలో సందడి చేసిన సాయి పల్లవి.. మొదటి సినిమాతోనే వచ్చిన క్రేజ్‌ను ఎప్పుడూ క్యాష్ చేసుకోవాలనుకోలేదు. సినిమాల విషయంలో చాలా సెలెక్టివ్‌గా తన మనసుకు నచ్చిన కథలనే చేసుకుంటూ వెళుతుంది. అందుకే ఈ కథానాయికకు తెలుగు నాట కూడా ఇంత క్రేజ్, నానితో నటించిన ఏమ్‌సీఏ, ఇటీవల వచ్చిన 'అమరన్' చిత్ర విజయాల్లో సాయి పల్లవి మ్యాజిక్ వర్కవుట్ అయ్యిందనే చెప్పాలి. ముఖ్యంగా 'అమరన్' చిత్రానికి ఎటువంటి పబ్లిసిటి లేకపోయినా, కేవలం సాయి పల్లవి క్రేజ్‌తోనే ఆ చిత్రం తమిళంలో కంటే తెలుగులోనే ఎక్కువ వసూళ్లను సాధించింది. ఇక తాజాగా ఈ క్రేజీ నాయిక నటిస్తున్న చిత్రం 'తండేల్' నాగచైతన్య కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రానికి చందు మొండేటి దర్శకుడు. గీతా ఆర్ట్స్ పతాకంపై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 7న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి ఈ రోజు బజ్ రావడానికి సాయి పల్లవి కూడా ఓ ముఖ్య కారణం. తెలుగులో ఆమెకున్న క్రేజ్ ఖచ్చితంగా ఈ చిత్రం మంచి ప్రారంభ వసూళ్లు సాధించడానికి ఉపయోగపడుతుంది. ఇందులో ఎటువంటి సందేహం లేదు. మంగళవారం విడుదలైన ఈ చిత్రం ట్రైలర్‌లో నాగచైతన్య, సాయి పల్లవి మధ్య కెమిస్ట్రీ కూడా చూడ ముచ్చటగా ఉంది. ట్రైలర్ కూడా ఆసక్తికరంగా ఉంది. ఇక సాయి పల్లవి మ్యాజిక్ ఈ చిత్రానికి ఎలాగు ఉంది. కాబట్టి తప్పకుండా ఈ చిత్రం మంచి ప్రారంభ వసూళ్లు సాధిస్తుందని, సాయి పల్లవి ఛరిష్మా, మ్యాజిక్ ఈ చిత్రానికి ప్లస్ అవుతుందని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com